వరంగల్ వాయిస్
Evening Daily
www.warangalvoice.net
వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 318    శుక్రవారం | 05 జులై 2024 | పేజీలు : 08 | వెల రూ. 5



# మరుపురాని మహానేత..

స్వర్గీయ దాస్యం ప్రణయ్ భాస్కర్

జిల్లా రాజకీయ ముఖచిత్రంపై చెదరని సంతకం

ఆయన జయంతి, వర్ధంతి సందర్భంగా వరంగల్ వాయిస్ ప్రత్యేక కథనం

7లో..

# బాధ్యులెవరు...?

వివరాలు 2లో..




దశాబ్దాలు గడుస్తున్నాయి.. ప్రభుత్వాలు మారుతున్నాయి.. అధికారులు మారుతున్నారు.. మంత్రులు, ఎమ్మెల్యేలు మారుతున్నారు.. యవ్వనంలో జర్నలిజం రంగంలోకి అడుగు పెట్టిన వారు వృద్ధులుగా మారుతున్నారు..అయినా జర్నలిస్టుల సొంతింటి కల నెరవేరడం లేదు. ఏ ప్రభుత్వం వచ్చినా సానుకూలంగా జీవోలు, ప్రకటనలు వస్తున్నాయి తప్ప అడుగు ముందుకు పడడంలేదు. సాధారణ పాత్రికేయుడి జీవన పరిస్థితి మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా మారింది. యూనియన్ల పేరున చలామణి అవుతున్న కొందరు సో కాల్డ్ నాయకులు మాత్రం బాగుపడుతున్నారు. యూనియన్ల ముసుగులో రాజకీయ పార్టీలకు మించి కుట్రలు, కుతంత్రాలకు పాల్పడుతున్నారు. జిల్లాకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేల అడుగులకు మడుగులొత్తుతూ జర్నలిస్టుల సంక్షేమాన్ని గాలికొదిలారు. నిన్న మొన్నటి వరకు ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్ చుట్టూ తిరిగిన వారంతా నేడు పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి చుట్టూ ప్రదక్షిణ చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారు. ప్రశ్నించే వారి గొంతు నొక్కుతూ తమ రుబాబు ప్రదర్శిస్తున్నారు. వీరి వైఖరితో కింది స్థాయి పాత్రికేయులు ఆందోళన చెందుతున్నారు.

- వరంగల్ వాయిస్, హనుమకొండ ప్రతినిధి

TUWJ
Telangana State Union of Working Journalists

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్
మన లక్ష్యం - మన యూనియన్

**కలగానే జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు**

**మూడు దశాబ్దాలుగా సైంధవుల్లా అడ్డుపుల్లలు**

**యూనియన్లను అడ్డుపెట్టుకుని చీకటి బాగోతాలు**

**సర్కార్ సిద్ధంగా ఉన్నా కుతంత్రాలు**

**మీలోనే కుట్రదారులు ఉన్నారంటున్న ప్రజాప్రతినిధులు**

**ఐక్యంగా ముందుకెళ్లాలంటూ సూచిస్తున్న జర్నలిస్టులు**



8లో..

# మొగోళ్లయితే టచ్ చేసి చూడండి

అక్రమాలు కప్పిపుచ్చుకునేందుకే బీఆర్ఎస్ నాయకుల డ్రామాలు

వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

# జిల్లాలో ఇంటర్న్‌షిప్ యూనిట్లు

8లో



మండల సమైఖ్య ఆర్థికాభివృద్ధికి ఫలాలు

శ్రీనిధి ద్వారా రుణ ఏర్పాట్లు

మహిళలకు మీ సేవ కేంద్రాలు



8లో..

# మురిపించి ... మాయమై ..

తొలకరితే పరిమితమైన నైరుతి

మండుతున్న ఎండలు

చుక్క నీరు లేని వాగులు, చెరువులు

అదును దాటుతుందని రైతన్న ఆందోళన

# బాధ్యులెవరు..?



వరంగల్ వాయిస్, ఫైల్ ఫొటో..

**కలగానే జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు**

**మూడు దశాబ్దాలుగా సైంధవుల్లా అడ్డుపుల్లలు**

**యూనియన్లను అడ్డుపెట్టుకుని చీకటి బాగోతాలు**

**సర్కార్ సిద్ధంగా ఉన్నా కుతంత్రాలు**

**మీలోనే కుట్రదారులున్నారంటున్న ప్రజాప్రతినిధులు**

**ఐక్యంగా ముందుకెళ్లాలంటూ సూచిస్తున్న జర్నలిస్టులు**

**వరంగల్ వాయిస్, హనుమకొండ ప్రతినిధి :** జర్నలిస్టుల కోసమే జర్నలిస్ట్ యూనియన్లని చెప్పుకుంటున్న కొంతమంది నేతల స్వార్థ బుద్ధితో సాధారణ పాత్రికేయుడి సొంతింటి కల నెరవేరడం లేదు. మూడు దశాబ్దాలుగా జర్నలిస్టుగా కాలర్ ఎగరేస్తున్న సాధారణ జర్నలిస్టుల స్థితిగతులు మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. అయితే జర్నలిస్టుల పేరు చెప్పుకొని తిరుగుతున్న నాయకులు మాత్రం అనతి కాలంలోనే కోట్లకు పడగెత్తుతున్నారు. కుక్కకు బొక్క వేసినట్లు అప్పుడప్పుడు త్వరలోనే జర్నలిస్టుల సొంతింటి కల నెరవేరబోతుందంటూ రాజకీయ నాయకుల చేత ప్రకటనలు చేయిస్తూ వారి పబ్బం గడుపుకుంటున్నారు. గతంలో అత్యుత్సాహం ప్రదర్శించి మంత్రులు, ఎమ్మెల్యేలకు సన్మానాలు, పాలాభిషేకాలు చేసి వివాదాస్పదమయ్యారు. చిత్తశుద్ధితో పనిచేయాల్సిన సిక్స్ మెన్ కమిటీ బాధ్యులు, సొసైటీ బాధ్యులు తమ బాధ్యతలను విస్మరించి వ్యవహరిస్తున్నారని పలువురు జర్నలిస్టులు బాహాటంగా విమర్శిస్తున్నారు.



వరంగల్ వాయిస్, ఫైల్ ఫొటో..

ముఖ్యమంత్రి, ఇతర మంత్రులు జిల్లాకు వచ్చినపుడు వినతి పత్రాలు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు తప్ప ఇచ్చిన వినతి పత్రంపై ఫాలోఅప్ చేయడం లేదన్న ఆరోపణలున్నాయి. మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి ద్వారా సీఎం, రెవెన్యూ మంత్రిని కలిస్తే తప్ప ఇంటి స్థలాలు రావన్న విషయం తెలిసినప్పటికీ ఇగోలకు పోయి జర్నలిస్టుల సొంతింటి కలను పక్కదారి పట్టిస్తున్నారు.

## ప్రశ్నిస్తే బెదిరింపులు..

దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలోనే వరంగల్ నగరంలోని జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించారు. ఈ మేరకు కాకతీయ జర్నలిస్టు హౌసింగ్ సొసైటీకి 21 ఫిబ్రవరి 2009న కాజీపేట బంధం చెరువు సమీపంలో సర్వే నంబర్ 27లో 4.20 ఎకరాలు కేటాయిస్తూ జీవో ఎంస్ నంబర్ 228 జారీ చేశారు. ఇదే సమయంలో ఏకశిల జర్నలిస్టు హౌసింగ్ సొసైటీకి నగర శివారు చింతగట్టులోని మునిపెల్లిలో 26 ఫిబ్రవరి 2009న జీవో ఎంస్ నంబర్ 301 ద్వారా సర్వే నంబర్ 158, 171/1లో 10.31 ఎకరాలు కేటాయించారు. నాటి ఉమ్మడి రాష్ట్రంలోని అనేక జిల్లాల్లోని జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించి జీవోలు జారీ చేయగా, ప్రభుత్వ జీవోల్లో పేర్కొన్న మేరకు ఆయా జిల్లాల్లో జర్నలిస్టు సొసైటీలు డబ్బులు చెల్లించి స్వాధీనం చేసుకున్నాయి. మన యూనియన్ నాయకులు, నాటి సొసైటీ బాధ్యుల నిర్లక్ష్యం కారణంగా జర్నలిస్టులకు స్థలాలు దక్కలేదు. ఈ నేపథ్యంలోనే హైదరాబాద్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ జర్నలిస్టు హౌసింగ్ సొసైటీ విషయంలో కోర్టులో కొందరు కేసు వేయడంతో జాప్యం జరిగింది. దీనిని అడ్డుగా చూపించి రెవెన్యూ అధికారులు ఏళ్లతరబడి జాప్యం చేశారు. జర్నలిస్టుల పోరాట ఫలితంగా 2022 సెప్టెంబర్‌లో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎన్‌వీ రమణ జర్నలిస్టు సొసైటీలకు కేటాయించిన ఇళ్ల స్థలాలను తక్షణమే వారికి స్వాధీనం చేయాలని ఆదేశాలిచ్చారు. దీంతో కోర్టు అడ్డంకులు, గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం చూపిన కుంటిసాకులు తొలగిపోయాయి. సొసైటీలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేసేందుకు మార్గం సుగమమైంది. సొసైటీలకు కేటాయించిన స్థలాలు అప్పగించాలని కొన్నేళ్లుగా ఆయా సొసైటీల బాధ్యులు పోరాడుతున్న నేపథ్యంలో గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు జిల్లా కలెక్టర్ లుగా పనిచేసిన రాజీవ్ గాంధీ హనుమంతు, సిక్తా పట్నాయక్ ఫైల్ మూవ్ చేశారు. సొసైటీలు చెల్లించాల్సిన డబ్బుల విషయమై పర్మిషన్ కోసం రెవెన్యూ సెక్రటరీకి లేఖలు పంపారు. ఇంతలోనే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు రావడంతో జాప్యం ఏర్పడింది. ఎన్నికలు ముగిసిన నేపథ్యంలో ఇళ్ల స్థలాల విషయమై ఆయా సొసైటీలు మంత్రులు, ఎమ్మెల్యేలను కలిసి విజ్ఞప్తులు చేయగా త్వరలోనే ప్రక్రియ పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

## సొసైటీల్లో లేని వారికి సైతం ఇళ్ల స్థలాలు..

జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీల్లో లేని వర్కింగ్ జర్నలిస్టులకు సైతం ఇళ్ల స్థలాలు కేటాయించాలని కొన్నేళ్లుగా పోరాడుతున్న నేపథ్యంలో గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు నాటి మంత్రి కేటీఆర్, ఎమ్మెల్యేలు దాస్యం వినయ్‌భాస్కర్, అరూరి రమేశ్ స్పందించి అధికారులకు ఆదేశాలిచ్చారు. ఫలితంగా సొసైటీల్లో లేని 325 మంది జర్నలిస్టుల (సిక్స్‌మెన్ కమిటీ ఎంపిక చేసిన జాబితా ప్రకారం)కు హసన్‌పర్తి మండలం మడిపల్లిలో సర్వే నంబర్ 362/1లో 13 ఎకరాలు కేటాయించారు. ఈ మేరకు 5 అక్టోబర్ 2023న నాటి హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ రెవెన్యూ సెక్రటరీకి లేఖ పంపగా, జర్నలిస్టులకు పంపిణీ చేసేందుకు సర్కారు సుముఖత వ్యక్తం చేసింది. ఇంతలోనే ఎన్నికలు రావడంతో ప్రక్రియ నిలిచిపోయింది.

## ఐక్యంగా ముందుకెళ్తేనే..

జర్నలిస్ట్ యూనియన్ల నేతలు ఐక్యంగా ముందుకెళ్తే త్వరలోనే ఇళ్ల స్థలాల పంపిణీ జరుగుతుంది. ఇగోలకు పోతే ఎనుకటి చిప్పే అన్నట్లుగా మళ్లీ సమస్యలు మొదలవుతాయి. మూడు దశాబ్దాల నుంచి ఇళ్ల స్థలాల కోసం ఎదురుచూస్తున్న సీనియర్ జర్నలిస్టులు అద్దె ఇళ్లల్లో ఉంటూ నరకయాతన అనుభవిస్తున్నారు. సొంత ఇండ్లు ఉన్న వారికి వీరి బాధలు పట్టడం లేదు. రాష్ట్రంలోని అనేక జిల్లాల్లో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు వచ్చాయి. కానీ మన వరంగల్ నగరంలోనే యూనియన్ల పేరుతో చలామణి అవుతున్న కొందరు జర్నలిస్టు నేతలు ద్వంద్వ వైఖరి మూలంగా కింది స్థాయి జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు దక్కడం లేదనేది వాస్తవం. ఈ విషయమై కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు సైతం మనలోని కుట్రదారులను ఎత్తిచూపుతున్నారు. మా హయాంలో జర్నలిస్టుల ఆకాంక్ష నెరవేరుస్తామని, మహా అయితే నెల రోజుల్లోనే ఇళ్ల స్థలాలు పంపిణీ చేయగలమని చెబుతున్నారు. సానుకూల పరిస్థితుల నేపథ్యంలో ఇకనైనా సామాన్య జర్నలిస్టుల సొంతింటి కల నెరవేర్చేందుకు యూనియన్ల నేతలు సహకరించాలి. లేకుంటే తమ హక్కులను సాధించుకునేందుకు ఎంతటి పోరాటాలకైనా సిద్ధమవుతామని, కుట్రదారులను సమాజానికి తెలియజేస్తామని జర్నలిస్టులు హెచ్చరిస్తున్నారు.

## హామీలు అమలుపర్చాలి..

జర్నలిస్టుల సొంతింటి కల నెరవేరాలన్న లక్ష్యంతో సీనియర్ జర్నలిస్టులుగా గుర్తింపు పొందిన ఆరుగురితో సిక్స్ మెన్ కమిటీని ఏర్పాటు చేశారు. ఇందులో బీఆర్ లెనిన్, గడ్డం రాజిరెడ్డి, బొక్క దయాసాగర్, మస్కపురి సుధాకర్, వేముల నాగరాజు, బొల్లారపు సదయ్య సభ్యులుగా ఉన్నారు. అదే విధంగా సొసైటీ బాధ్యులుగా కక్కెర్ల అనిల్ కుమార్, పిన్నా శివకుమార్, ఎం.రాజేంద్రప్రసాద్, చీర్ల సోమనర్సయ్య కొనసాగుతున్నారు. అయితే ఇంటి స్థలాల విషయంలో సీరియస్ గా పనిచేయాల్సిన సిక్స్ మెన్ కమిటీ బాధ్యులు నోరెత్తక పోవడంవల్లే నష్టం జరుగుతోందన్న విమర్శలున్నాయి. కాకలు తీరిన సిక్స్ మెన్ కమిటీ సభ్యులు, సొసైటీ బాధ్యులు హైదరాబాద్ లోనే రెండు, మూడు రోజులు మకాం వేసి సీరియస్ ఎఫర్ట్ పెడితే నెల రోజుల్లోనే సొంతింటి కల నెరవేరుతుందన్న ఆశాభావం నెలకొంది. అయితే వీరు ఇగోలకు పోయి ఏ ఒక్క రోజు కూడా భాగ్యనగరం బాట పట్టలేదన్న ఆరోపణలున్నాయి.

## ప్రెస్ క్లబ్ బాధ్యులు కూడా..

ప్రెస్ క్లబ్ బాధ్యులు కూడా జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను తక్షణం అమలు చేసేందుకు కృషి చేయాలి. ప్రెస్ క్లబ్ ఎన్నికల సందర్భంగా విడుదల చేసిన మేనిఫెస్టో అమలు చేయాల్సిన బాధ్యత వారిపైనే ఉంది. వర్కింగ్ జర్నలిస్టులకు గుర్తింపు కార్డులను జారీ చేయడంతోపాటు అనర్హుల సభ్యత్వాలను తక్షణం తొలగించాలి. ప్రెస్ క్లబ్ బైలా ప్రకారం నడుచుకోవాలి. గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ను పారదర్శకంగా తీర్చిదిద్దాలన్న వాదనలు వినిపిస్తున్నాయి.

# ఎంజీఎంలో కలెక్టర్ హల్‌చల్

**అపరిశుభ్రతపై ఆగ్రహం**

**రోగులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశం**



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలకు పెద్ద దిక్కుగా ఉన్న ఎంజీఎం ఆస్పత్రిలో అపరిశుభ్రతపై వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారదాదేవి ఆగ్రహం వ్యక్తం చేశారు. రోగులకు మెరుగైన వైద్యం అందించాల్సిన ఆస్పత్రిలో సమస్యలు తాండవించడంపై మండి పడ్డారు. ఆసుపత్రిలోని అవుట్ పేషంట్ వార్డు, ఎమర్జెన్సీ వార్డును కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఎమర్జెన్సీ వార్డులో ఏసీ పనిచేయక పోవడం, అపరిశుభ్రంగా ఉండడంపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు.ఆయా విభాగాల వద్ద రోగులకు కూర్చోవడానికి కుర్చీలు ఏర్పాటు చేయాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ ను ఆదేశించారు. జిల్లా ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశాల మేరకు ఆసుపత్రి సూపరింటెండెంట్ చంద్రశేఖర్, సంబంధిత శాఖల అధికారులతో కలిసి నర్సింగ్ స్కూల్ భవనాన్ని పరిశీలించారు. అక్కడి సమస్యలను, అందిస్తున్న మెనూ గురించి నర్సింగ్ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. భవనం శిథిలావస్థకు చేరుకున్న దృష్ట్యా వెంటనే విద్యార్థులకు ఇతర భవనంలోకి మార్చాల్సిన అవసరముందన్నారు. కలెక్టర్ వెంట కేఎంసీ ప్రిన్సిపల్ మోహన్ దాస్, ఆర్ఎంఓ శ్రీనివాస్, జిల్లా రోడ్ల భవనాల శాఖ అధికారి జితేందర్ రెడ్డి, టీజీఎంఐడీసీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రసాద్, గృహ నిర్మాణ శాఖ అధికారి వాసు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# కాళోజీ కళాక్షేత్రం పనులు త్వరగా పూర్తి చేయాలి

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** కాళోజీ కళాక్షేత్రంలో జరుగుతున్న పనులు త్వరగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం కాళోజీ కళాక్షేత్రాన్ని సందర్శించిన ఆమె అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అసంపూర్తిగా ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. కళాక్షేత్రాన్ని మొత్తం కలియ తిరుగుతూ ఏ పనులు పెండింగ్ లో ఉన్నాయో గుర్తించి తక్షణమే వాటిని పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జీడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాక దే, హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, కుడా అధికారులు పాల్గొన్నారు.

## వండర్ కిడ్‌ను అభినందించిన పోలీస్ కమిషనర్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** అతి పిన్న వయస్సులో చూడకుండా ప్రపంచ దేశ రాజధానులు, కరెన్సీలను అనర్గళంగా తెలియజేస్తున్న బాల మేధావిని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా శుక్రవారం అభినందించారు. కేయూసీ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న దామెరుప్పుల దేవేందర్, స్వప్న దంపతుల కుమారుడు తేజస్వీ పబ్లిక్ స్కూల్‌లో 6వ తరగతి చదువుచున్న దామెరుప్పుల అక్షిత్ అతి పిన్న వయస్సులోనే ప్రపంచ దేశాలకు సంబంధించిన రాజధానులతో పాటు ఆ దేశ కరెన్సీలను చూడకుండా ధారలంగా చెప్పడంతో ఈ బాల మేధావి ప్రతిభను గుర్తించిన తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ అక్షిత్ పేరును తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చిన్నారుల విభాగంలో నమోదు చేసి గుర్తింపు పత్రాన్ని జారీచేశారు. ఈ పత్రాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా బాల మేధావికి అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ముందుగా బాల మేధావి తల్లిదండ్రులతో పాటు, ట్రైనీ రఘును అభినందిస్తూ మాట్లాడుతూ పిల్లల ప్రతిభను గుర్తించి వారికి సరైన శిక్షణ, సహకారాన్ని అందించడం ద్వారా చిన్నారులు భవిష్యత్తులో ప్రతిభావంతులుగా గుర్తించబడుతారని పోలీస్ కమిషనర్ తెలియజేశారు.

## బీజేపీ నాయకుల అక్రమ అరెస్ట్



**వరంగల్ వాయిస్, వరంగల్ :** భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పిలుపు మేరకు టీజీపీఎస్సీ నిరుద్యోగుల సమస్యలపై జిల్లాల వారీగా కలెక్టరేట్ ముట్టడి సందర్భంగా వరంగల్ మిల్స్ కాలనీ పోలీసు సిబ్బంది బీజేపీ నాయకులను అక్రమంగా అరెస్టు చేసింది. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ ఎనిమిది నెలల కాంగ్రెస్ పాలనలో వరంగల్ తూర్పు బీజేపీ నాయకులపై అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ అరెస్ట్ లను పిరికి పంద చర్యగా భావిస్తున్నామని తెలిపారు. నిరుద్యోగులు, విద్యార్థులు ఉద్యోగాల కోసం వారి తరఫున పోరాడుతుంటే పోలీసులతో అరెస్టు చేయడం సరికాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అరెస్టులతో మా పోరాటాన్ని ఆపలేదని మండిపడ్డారు. రాబోయే రోజుల్లో మా పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మాదాసు రాజు హెచ్చరించారు. అరెస్టు అయిన వారిలో భారతీయ జనతా పార్టీ వరంగల్ తూర్పు సీనియర్ నాయకులు పుప్పాల శ్రీనివాస్, చింతల అనిల్, మండల భూపాల్, గొర్రె కోటి, జిలకర వీరస్వామి, తాళ్లపల్లి రమేష్ గౌడ్, వేల్పుల నందు, ఇనుముల రాజు ఉన్నారు.

## మహిళలపై పాశవిక దాడులు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** మహిళలపై జరుగుతున్న పాశవిక దాడులను ఖండిస్తూ రాణి రుద్రమదేవి సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో హనుమకొండ కలెక్టరేట్ లో డీఆర్వో వైవీ గణేశ్ కు సమితి ప్రతినిధులు మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా సమితి తరఫున పోకల జ్యోతిర్మయి మాట్లాడుతూ బెంగాల్ లో మహిళ ముఖ్యమంత్రి ఉన్నప్పటికీ మహిళలపై దాడులు ఆగడం లేదని, దాడులకు పాల్పడేవారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలంటూ జిల్లా యంత్రాంగం ద్వారా కేంద్ర హోం శాఖ మంత్రికి విజ్ఞప్తి చేసినట్లు జ్యోతిర్మయి తెలిపారు. తమ అభ్యర్థనకు జిల్లా అధికారులు సానుకూలంగా స్పందించినట్లు ఆమె చెప్పారు. డీఆర్వోను కలిసిన వారిలో సమితి ప్రతినిధులు 12వ డివిజన్ కార్పొరేటర్ ప్రవంతి, అనితా ఠాకూర్, అన్నపూర్ణ, అపర్ణ, పోకల సునీత, ఝాన్సీ, మంజుల, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# చదివింది ఎంబీఏ.. చేసేది సైబర్ నేరాలు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** సాఫ్ట్‌వేర్ ఉద్యోగవకాశాలు కల్పిస్తానంటూ లక్షల్లో నిరుద్యోగుల నుంచి వసూలు చేసిన సైబర్ నేరస్థుడిని వరంగల్ పోలీస్ కమిషనరేట్ సైబర్ విభాగం పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. ఈ సైబర్ కేటుగాడి నుంచి పోలీసులు సుమారు రెండు లక్షల రూపాయలను స్వాధీనం చేసుకున్నారు. ఈ అరెస్టుకు సంబంధించి సైబర్ క్రైమ్ విభాగం ఏసీపీ విజయ్‌కుమార్ వివరాలను వెల్లడిస్తూ ఆంధ్రప్రదేశ్ ఏలూరు జిల్లా, చట్రాయి మండలం, చిట్టాపూర్ గ్రామానికి చెందిన పొనగంటి సాయితేజ(28) ఎంబీఏ పట్టా అందుకున్న నిందితుడు కొన్ని కంపెనీల్లో పెట్టుబడి పెట్టి నష్టపోవడంతో పాటు జల్సాలకు అలవాటు పడ్డాడు. దీంతో సులభంగా డబ్బు సంపాదించాలనుకున్నాడు. తనకున్న కంప్యూటర్ పరిజ్ఞానంతో ఉద్యోగావకాశాలు కల్పించే కొన్ని వెబ్ సైట్లను వేదికగా ఎంచుకున్నాడు. ఈ వెబ్‌సైట్లలో తమ వివరాలను నమోదు చేసుకున్న నిరుద్యోగులకు సంబంధించిన సెల్‌ఫోన్ నంబర్లను సేకరించి సంబంధిత నిరుద్యోగులకు బ్యాక్ డోర్ ద్వారా సాఫ్ట్‌వేర్ ఉద్యోగఅవకాశాలు కల్పించడం జరుగుతుందని వారి ఫోన్లకు సంక్షిప్త సమాచారం పంపించే వాడు. ఇలాంటి మేసేజ్‌లకు స్పందించే నిరుద్యోగుల నుంచి ఈ సైబర్ నేరగాడు ఇంటర్వ్యూ, పరీక్షలు, ట్రెయినింగ్ అంటూ లక్షల్లో డబ్బు వసూళ్లకు పాల్పడేవాడు. ఇదే తరహాలో నిందితుడు హనుమకొండ ప్రాంతంలోని ఓ నిరుద్యోగి నుంచి సుమారు మూడు లక్షలకుపై డబ్బులు వసూలు చేసి ఫోన్ స్విచ్ ఆఫ్ చేయడంతో భంగుతిన్న బాధితుడు తాను మోసపోయినట్లుగా గుర్తించి వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన సైబర్ క్రైమ్ విభాగంలో ఫిర్యాదు చేయడంతో తక్షణమే స్పందించి కేసు నమోదు చేసుకున్న సైబర్ క్రైమ్స్ పోలీసులు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ దర్యాప్తు బృందం సైబర్ నేరాలకు పాల్పడుతున్న నిందితుడు గుర్తించి అదుపులోకి తీసుకోని విచారించగా నిందితుడు రెండు తెలుగు రాష్ట్రాల్లో సూమారు 35 మంది నిరుద్యోగుల నుంచి సూమారు రూ.45 లక్షలు వసూలు చేసినట్లుగా పోలీసుల ఎదుట అంగీకరించాడు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో సైబర్ క్రైమ్స్ విభాగం ఏర్పాటు చేసిన అనంతరం తొలిసారి అతి కొద్ది సమయంలో కేసు నమోదు చేసి నిందితుడిని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన ఏసీపీ విజయ్‌కుమార్, ఇన్ స్పెక్టర్ రవి, ఎస్ఐలు శివ, చరణ్, కానిస్టేబుళ్లు ఆంజనేయులు, మహేందర్, రాజు, సంపత్‌లను పోలీస్ కమిషనర్ అభినందించారు.

## ప్రతి ఒక్కరూ అమ్మ పేరుతో మొక్క నాటాలి

### బీజేపీ నేత డాక్టర్ పెసరు విజయ చందర్ రెడ్డి



**వరంగల్ వాయిస్, దామెర :** డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా జులై 06 నుంచి 23 వరకు నిర్వహించే కార్యక్రమాలలో ఒకటి పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటే కార్యక్రమం. ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించిన ఈ కార్యక్రమం (ఏక్ పేడ్ మా కే నామ్") అమ్మ పేరుతో ఒక మొక్క నాటాలని పిలుపులో భాగంగా శుక్రవారం దామెర మండలం లాదెళ్ల గ్రామంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, హుజురాబాద్ నియోజకవర్గం ప్రభారి డాక్టర్ పెసరు విజయ చందర్ రెడ్డి, మండల నాయకులు మొక్కలు నాటారు. మండల అధ్యక్షుడు జంగిలి నాగరాజ్, జిల్లా ప్రధానకార్యదర్శి కొండి జితేందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు గురుజాల శ్రీరామ్ రెడ్డి, ముత్యాల శ్రీనివాస్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి గన్ను సతీష్, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టల రమేష్, యువ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు బత్తుల సుమంత్, శక్తి కేంద్ర ఇంచార్జి మాందాటి శ్రీకాంత్, బూత్ అధ్యక్షుడు డెంగు నవీన్, అనిల్ యాదవ్, సీనియర్ నాయకులు మాదాసి చిరంజీవి, కొలనుపాక సుధాకర్, రామంచి చిరంజీవి, మాందాటి ప్రశాంత్, అన్న బోయిన రోహిత్, నాన్నబోయిన శ్రీనివాస్, గొడిశాల సాంబరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీటీసీ దుర్గయ్యకు ఘన సన్మానం



**వరంగల్ వాయిస్, మహాదేవపూర్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో అన్నారం ఎంపీటీసీగా పదవీ విరమణ చేసిన మంచినీళ్ల దుర్గయ్యను శుక్రవారం కాళేశ్వరం కేవీఆర్ రెసిడెన్సీలో ఘనంగా సన్మానించారు. దుర్గయ్య సేవలను గుర్తు చేసుకుంటూ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు లేతకారి రాజబాబు మాట్లాడుతూ శ్రీధర్ బాబు గీసిన గీత జవదాటకుండా కాంగ్రెస్ పార్టీ లో నిబద్ధతతో పని చేయడం జరిగింది. పార్టీ కష్టాలో ఉన్న సమయంలో పార్టీకి ఈ మండలానికి పెద్ద దిక్కుగా నిలబడి పార్టీ కార్యక్రమాలు ముందు ఉండి చేయడం జరిగింది. పార్టీని మన నాయకులు శ్రీధర్ బాబు గూర్చి అధికార పార్టీ నాయకులు విమర్శిస్తే వెంటనే వారికి సమాధానం కూడా చెప్పే వాడు. పదేళ్లుగా శ్రీధర్ బాబు నాయకత్వాన్ని బలోపేతం చేయాలనే తపన తనలో చూశానని అన్నారు. దుర్గయ్య పదవి కి మాత్రమే విరమణ రేపటి నుంచి రెట్టింపు ఉత్సాహంతో ప్రజల మధ్యలో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని లేతకారి రాజబాబు ఆకాంక్షించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కామిడి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు మాచర్ల సారయ్య, సురేందర్, ప్రచార కమిటీ అధ్యక్షుడు షకీల్, మైనార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఫరీద్, యువ నాయకులు కొండ్రా శేఖర్ గౌడ్, లేతకారి అవినాష్ పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### డీఎంహెచ్ఓ కె.వెంకటరమణ



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు రాయపర్తి, వర్ధన్నపేట, ఆరోగ్య ఉప కేంద్రాలు మైలారం, మురిపిరాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పర్వతగిరిలలో శుక్రవారం వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కె.వెంకటరమణ విస్తృతంగా పర్యటించారు. వైద్య ఆరోగ్యశాఖ ప్రజలకు అందించవలసిన సేవల గురించి తెలుపుతూ వర్షాకాలంలో సాధారణంగా అంటువ్యాధులు మలేరియా, ఫైలేరియా, డెంగీ, చికెన్ గునియా రక్త విరోచనాలు, నీళ్ల విరోచనాలు, హెపటైటిస్ బీ మొదలగు వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందన్నారు. కాబట్టి, ఇంటింటి సర్వే చేసి జర్వగ్రస్తులను ముందుగానే గుర్తించి వ్యాధులు నిర్ధారించి తగిన చికిత్సలు అందించాలని కోరారు. గర్భిణీ స్త్రీలకు అందించవలసిన సేవలను క్రమం తప్పకుండా అందించాలని తెలిపారు. ప్రతి గర్భిణీని ప్రభుత్వ దవాఖానాలో ప్రసవించిట్లు ప్రోత్సహించాలని కోరారు. 30 సంవత్సరాల పైబడిన వారందరికీ నిర్ధారణ పరీక్షలు చేసి వారికి హైపర్ టెన్షన్, మధుమేహం, క్యాన్సర్, మెదడుకు సంబంధించిన ఎలాంటి రోగాలు ఉన్నా కూడా వైద్యాధికారితో పరీక్షలు నిర్వహించి తగిన చికిత్సలు అందించాలని తెలిపారు. ఎవరైనా సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. ఆశా కార్యకర్త నుంచి వైద్యాధికారి వరకు తమ విధులను సమయ భావన పాటించకుంటే వారి పైన తగు చర్యలు ఉంటాయని వారిపై అధికారుల సమక్షంలో చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు, డాక్టర్ ఐశ్వర్య, డాక్టర్ నేహ, ఫాతిమా, డాక్టర్ జ్యోత్స్న, డాక్టర్ అనిత, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, సూపర్ వైజర్లు మాధవి, కిర్బ, మేరీ, వసంత, సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రావణపల్లి బొగ్గుగని వేలాన్ని ఉపసంహరించుకోవాలి

## వరంగల్ జిల్లా ఏవోకు వామపక్షాల వినతి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** దేశవ్యాప్తంగా 61 బొగ్గు గనుల వేలం పాటను గత నెల 21న కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. అందులో సింగరేణి ప్రాంతంలోని శ్రావణపల్లి ఉపరితల బొగ్గు గనిని కూడా వేలం పాట వేసింది. దీనిని వ్యతిరేకిస్తూ, పార్టీల రాష్ట్ర కమిటీలు ఇచ్చిన పిలుపు మేరకు శుక్రవారం వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సీపీఐ, సీపీఎం, సీపీఐఎంఎల్, న్యూడెమోక్రసీ పార్టీ, ప్రజా సంఘాల నాయకులు బొగ్గుగని వేలాన్ని ఉపసంహరించుకోవాలని కోరుతూ వరంగల్ జిల్లా ఏవోకు వినతి పత్రం అందించారు. 135 సంవత్సరాల చరిత్ర కలిగి గోదావరి పరివాహక ప్రాంతంలో బొగ్గునిక్షేపాలు ఉండి సింగరేణి యాజమాన్యంలో నడుస్తుండగా 2015 సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన మైన్స్ అండ్ మినరల్స్ డెవలప్ మెంట్ రెగ్యులేషన్ యాక్ట్ ద్వారా తన ఆధీనంలోకి తీసుకున్నదని వారన్నారు. గతంలోనే కోయగూడెం, సత్తుపల్లి ఓపెన్ కాస్ట్ గనులు ప్రైవేటుపరం అయ్యాయని, ఇప్పుడు శ్రావణపల్లి మంచిర్యాల జిల్లా నెన్నెల మండలం శ్రావణపల్లి గ్రామంలోని ఓపెన్ కాస్ట్ గనిని కేంద్రం ప్రైవేటు పరం చేయబోతున్నదన్నారు. దీనివల్ల రాబోవు రోజుల్లో సింగరేణిలోని ఒక్కొక్క గని ప్రైవేటు పరం చేసే ప్రమాదం ఉందని వారు తెలియజేశారు. శ్రావణపల్లి ఓపెన్ కాస్ట్ ను సింగరేణి సంస్థకి అప్పజెప్పాలని, అలాగే కోయగూడెం సత్తుపల్లి గనులు కూడా సింగరేణికి కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ అందుబాటులో లేనందున అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీకాంత్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి మేకల రవి, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు బాబు, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు రాచర్ల బాలరాజు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్, సహాయ కార్యదర్శి దామెర కృష్ణ, ఉపాధ్యక్షులు ఎండీ యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

# దానాలన్నింటిలోకి అన్నదానం గొప్పది

## భద్రకాళి ఆలయ సమీపంలో అన్నదానం




**వరంగల్ వాయిస్, వరంగల్ :** దానాలన్నింటిలోకి అన్నదానం గొప్పది. అటువంటి అన్నదానం చేయడం ద్వారా అన్నార్తుల ఆకలి తీర్చే బాధ్యతను తమ సేవలలో భాగంగా చేస్తుంది లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ వరంగల్ భద్రకాళి ఆలయ సమీపంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించింది. 320ఎఫ్ జిల్లా లయన్స్ క్లబ్ ఆఫ్ హనుమకొండ సుబేదారి ఆధ్వర్యంలో జోనల్ చైర్మన్ సిరికొండ భాస్కరరావు స్పాన్సర్షిప్ లో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా 320ఎఫ్ జిల్లా గవర్నర్ కుందూరు వెంకటరెడ్డి, రీజియన్ చైర్మన్ జన్నపురెడ్డి రాజిరెడ్డి, జోనల్ చైర్మన్ డాక్టర్ సిరికొండ భాస్కరరావు హాజరై అన్నదానం నిర్వహించారు. రీజియన్ 2, జోనల్ 2 పరిధిలోని లయన్స్ క్లబ్ లు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం తీసుకున్నాయి. ఈ మహాన్నదాన కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన వచ్చింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డిస్ట్రిక్ట్ గవర్నర్ కుందూరు వెంకటరెడ్డి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న లయన్స్ క్లబ్ ల ఆధ్వర్యంలో హంగర్ రిలీఫ్ ప్రోగ్రామ్స్ నిర్వహిస్తున్నామని, సామాజిక సేవలో బాధ్యతగా ప్రతి ఒక్కరూ ప్రజలకు సేవలు అందించేందుకు ముందుకు రావాలని కుందూరు వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు. లయన్స్ క్లబ్ సుబేదారి, హనుమకొండ ప్రెసిడెంట్ డాక్టర్ వీణా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయడంలో లయన్స్ క్లబ్ ఎప్పుడూ ముందుంటుందని, అన్నదాన కార్యక్రమం నిర్వహించడం పదిమంది ఆకలి తీర్చడం ఎంతో తృప్తినిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ సుబేదారి లయన్స్ క్లబ్ సెక్రటరీ మహమ్మద్ సలీముద్దీన్, వైస్ ప్రెసిడెంట్ 2 కోటిని శ్రీనివాస్, హన్మకొండ రాయల్స్ దుస్స శివశంకర్, శ్యాంసుందర్, హనుమకొండ, హసన్ పర్తి ప్రెసిడెంట్ కృపాకర్, కోశాధికారి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలి

## ఏఐఎస్‌బీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హకీమ్ నవీద్



**వరంగల్ వాయిస్, వరంగల్ :** కార్పొరేట్ విద్యాసంస్థలు వసూలు చేస్తున్న అధిక ఫీజులను నియంత్రించడానికి ఫీజు నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలని ఏఐఎస్‌బీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హకీమ్ నవీద్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో విద్యాహక్కు చట్టం ప్రకారం పేద, మధ్యతరగతి విద్యార్థులకు ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలలో 25 శాతం ఉచిత విద్యను అందించాలని కోరుతూ ఏఐఎస్ బీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా డీఈఓ కార్యాలయం వద్ద జరిగిన సంతకాల సేకరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐఎస్‌బీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హకీమ్ నవీద్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను నిలువు దోపిడీ చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఫీజు నియంత్రించడానికి కఠిన చట్టాలు లేకపోవడం వల్లనే కార్పొరేట్ విద్యాసంస్థలు విచ్చల విడిగా ఫీజులు వసూలు చేస్తూ చెలరేగి పోతున్నారని ఆరోపించారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఫీజు నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలని, రాష్ట్రంలో విద్యాహక్కు చట్టం ప్రకారం 25శాతం పేద విద్యార్థులకు ఉచిత విద్యను ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు అందించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ బీ ఉమ్మడి జిల్లా కన్వీనర్ రోహిత్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ స్కాలర్ షిప్స్ విడుదల చేయాలి

## ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి చింతకాయల ఝాన్సీ



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** పెండింగ్ ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్ షిప్స్ విడుదల చేయాలని కోరుతూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ హనుమకొండ జిల్లా ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి చింతకాయల ఝాన్సీ పాల్గొని మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న రూ. 7వేల కోట్లకు పైగా ఫీజు రియంబర్స్ మెంట్, స్కాలర్ షిప్ లను వెంటనే విడుదల చేయాల్సి ఉన్నా కూడా ఈ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతోందని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో పేద, మధ్య తరగతి విద్యార్థులను కళాశాల యజమాన్యాలు ఫీజులు కట్టాలంటూ ఇబ్బంది గురిచేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజు రియింబర్స్ మెంట్, స్కాలర్ షిప్ విడుదల కాక కళాశాల యాజమాన్యం విద్యార్థుల నుంచి ఇష్టం వచ్చినట్లు ఫీజు వసూళ్లు చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వం లాగే ఈ ప్రభుత్వం కూడా విద్యార్థి వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే విద్యార్థులకు పెండింగ్ ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్ షిప్స్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే సీఎం రేవంత్ రెడ్డిని,మంత్రులను, ఎమ్మెల్యేలను అడ్డుకుంటామని హెచ్చరించారు. వరంగల్ విభాగ్ కన్వీనర్ అయితే నిఖిల్ మాట్లాడుతూ నీళ్లు, నిధులు, నియామకాలు కోసం తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకుంటే గత ప్రభుత్వం విద్యార్థి వ్యతిరేక విధానాలను అవలంభిస్తే గద్దె దింపి ఇంటికి పంపామని, ఇప్పుడు కాంగ్రెస్ కు కూడా అదే దుస్థితిని పట్టిస్తామని ఏబీవీపీ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అరుణ్, జోనల్ ఇంచార్జులు శ్రవణ్ కుమార్, హరిచరణ్, కార్యకర్తలు సర్దార్, శ్రవణ్, రోహిత్, రేవంత్, శ్రీశాంత్ , అక్షిత్, కార్యకర్తలు పాల్గొన్నారు

# చిర్ర రాజు గౌడ్‌కు సన్మానం



**వరంగల్ వాయిస్, కేయూ :** కాకతీయ యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ మెంబెర్ గా నియమితులైన డా. చిర్ర రాజు గౌడ్ ను బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం హనుమకొండ నయీంనగర్ బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ చిర్ర రాజు గౌడ్ తెలంగాణ ఉద్యమంలో, బీసీ సామాజిక ఉద్యమంలో చురుకైనా పాత్ర వహించినందుకు గాను అతని సేవలు గుర్తించి కేయూ ఈసీ మెంబెర్ గా నియమించినందుకు గాను రాష్ట్ర ప్రభుత్వానికి బీసీ సంక్షేమ సంఘం నుంచి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బోనగాని యాదగిరి గౌడ్, బీసీ సంక్షేమ సంఘం నాయకులు మడిశెట్టి నాగరాజు పటేల్, పెరుమాండ్ల అనిల్, కోలా ప్రతాప్, సదానందం, తాళ్లపెల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ



**వరంగల్ వాయిస్, మట్టెవాడ :** వరంగల్ రామన్నపేటలోని డాక్టర్.ఏ. రాజేంద్రప్రసాద్ భారతి చాటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మట్టెవాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు 25 మందికి లాంగ్ నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్. ఏ.రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ విద్యను ప్రోత్సహించడంలో భాగంగా శుక్రవారం నోట్ బుక్స్ పంపిణీ చేయడం జరిగిందని తెలిపరు. ప్రస్తుత రోజుల్లో విద్య అనేది తప్పనిసరి అయ్యిందన్నారు. కాబట్టి, తల్లితండ్రులు వారి పిల్లలను కష్టపడి చదివించి ప్రయోజకులను చేయాలని సూచించారు. ప్రధానోపాధ్యాయురాలు కె.అరుణ మాట్లాడుతూ పిల్లలందరూ శ్రద్ధగా చదివి ఉన్నత స్థాయికి చేరాలన్నారు. ట్రస్ట్ వారు నోట్ బక్స్ విద్యర్థులకు అందజేయడం చాలా సంతోషకరమైన విషయమని, వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయురాలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బియ్యం, దుస్తులు అందజేత



**వరంగల్ వాయిస్, వరంగల్ :** జాతీయ మానవ హక్కుల సంఘం న్యాయ సేవ (National Human Rights & justice Movement) ఆధ్వర్యంలో దేశాయిపేట జగ్జీవన్ రావ్ కూడలిలో ఇద్దరు పేద చిన్నారులకు, వారి కుటుంబానికి 50 కిలోల బియ్యం, దుస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇంతేజార్ గంజ్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ శివకుమార్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యాకుబ్ అలీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోలేపాక మధు, వరంగల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు పోలేపాక రాణి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సౌరం అభిలాష్, జిల్లా జాయింట్ సెక్రెటరీ కొగిల సుధాకర్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ మేకల కమలాకర్, జిల్లా కోఆర్డినేటర్ సౌరం చిన్నయ్య, జిల్లా మహిళ జనరల్ సెక్రెటరీ బాకారం శోభ, జిల్లా వైస్‌ప్రెసిడెంట్ పద్మ, సెక్రెటరీ కవితపాల్గొన్నారు,

# రేపటి నుంచి టీజీ ఈఏపీసెట్-24 కౌన్సిలింగ్ ప్రక్రియ ప్రారంభం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఇంటర్మీడియట్ పూర్తైన విద్యార్థులు ఇంజినీరింగ్ మొదటి సంవత్సరంలో ప్రవేశానికి కౌన్సిలింగ్ ప్రక్రియ రాష్ట్ర వ్యాప్తంగా రేపటి నుంచి ప్రారంభం కానుంది. ఇందులో భాగంగా వరంగల్ నగరంలో 4 సర్టిఫికెట్స్ ధ్రువీకరణ కేంద్రాలను ఏర్పాటు చేశారు. అందులో వరంగల్ గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాలలో రేపటి నుంచి 13 వరకు, కాకతీయ డిగ్రీ కళాశాలలో రేపటి నుంచి 8 వరకు, యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో రేపటి నుంచి 11వరకు, కేయూ డైరెక్టరేట్ అఫ్ అడ్మిషన్స్ లో రేపటి నుంచి 10 వరకు సర్టిఫికెట్స్ ధ్రువీకరణ జరుగుతుంది. విద్యార్థులు ఈ అడ్మిషన్ ప్రక్రియలో ఎదురయ్యే సమస్యల నివృత్తి కోసం ప్రభుత్వ పాలిటెక్నిక్, వరంగల్ హెల్ప్ లైన్ సెంటర్ ను సంప్రదించాలని ప్రిన్సిపాల్, డాక్టర్ బైరి ప్రభాకర్ తెలిపారు.

# అన్నింటికన్నా విద్యాదానం మిన్నా

## పుట్టిన ఊరుకు సేవ చేయడమే నా ధ్యేయం

## సామాజికవేత్త, లయన్స్, రెడ్ క్రాస్ నేత రావుల రవిచందర్ రెడ్డి



**వరంగల్ వాయిస్, కేసముద్రం :** స్వామి వివేకానంద చెప్పినట్లుగా అన్ని దానాల్లో కెల్లా విద్యాదానం మిన్నా అనే మాటను తాను పాటిస్తానని రెడ్‌క్రాస్ రాష్ట్ర పతినిధి, లయన్స్ క్లబ్ నాయకులు రావుల రవిచందర్ రెడ్డి అన్నారు. మండలంలోని తాళ్లపూసపల్లి గ్రామంలో శు క్రవారం రవిచందర్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పిల్లలకు బ్యాగులు, పలకలు, అంగన్‌వాడీ స్కూల్‌కు మోడ్రన్ బేంచీలు, పలుకలు అందజేశారు. ఈ సందర్భంగా రవిచందర్ రెడ్డి మాట్లాడుతూ ఉన్న ఊరు కన్న తల్లి లాంటిదని, అందుకే ఊరుపై మమకారంతో తాను సేవా కార్యక్రమాలు చేపట్టానని తెలిపారు. తాను రెడ్‌క్రాస్, లయన్స్ క్లబ్ నేతగా గ్రామంలో మౌలిక వసతుల కల్పన, పలు కార్యక్రమాలు నిర్వహించినట్టు తెలిపారు. తాను పాఠశాలకు 20 గుంటల స్థలాన్ని తన తల్లిదండ్రుల పేరిట దారాదత్తం చేశానని ఈ సందర్భంగా గుర్తు చేశారు. నేటి విద్యార్థులే రేపటి పౌరులని, గ్రామంలో పదో తరగతి వరకు అనుమతి తెచ్చేందుకు గ్రామ పెద్దలతో కలిసి కృషి చేశానని తెలిపారు. పాఠశాల విద్యార్థులకు ఏ సాయం కావాలన్నా తనను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు యార్ల మురళీధర్‌రెడ్డి, కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి, డాక్టర్ జగన్‌మోహన్‌రావు, డాక్టర్ రంజిత్‌రెడ్డి, అనుమాండ్ల వెంకటేశ్వర్లు, రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ వరప్రసాద్, వైస్ చైర్మన్ డాక్టర్ నెహ్రూ, కమిటీ సభ్యులు గొర్రె వెంకన్న, సభ్యులు ఆకుల సోమయ్య, గ్రామ స్పెషల్ ఆఫీసర్ కనకయ్య, ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు ప్రమీల, స్కూల్ ఉపాధ్యాయులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి కోల దర్గయ్య, గ్రామ పంచాయతీ సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# నూతన సీఐని కలిసిన కాంగ్రెస్ నాయకులు



**వరంగల్ వాయిస్, పరకాల :** నూతన సీఐగా పదవీ భాధ్యతలు స్వీకరించిన వడ్లూరి క్రాంతికుమార్ ను కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కలిసి వారికి బొకే ఇచ్చి, శాలువాతో సత్కరించి శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరకాల మున్సిపాలిటీ చైర్మన్ సోదా అనిత–రామకృష్ణతో పాటుగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్, కౌన్సిలర్లు, సమన్వయ కమిటీ, పట్టణ కమిటీ, సీనియర్ నాయకులు, అనుబంధ సంఘ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాజీపేట వీడియో గ్రాఫర్స్ కార్యవర్గం ఎన్నిక



**వరంగల్ వాయిస్, కాజీపేట :** కాజీపేట డివిజన్ ఫొటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నికలు శుక్రవారం నిర్వహించారు. ఈ ఎన్నికలలో అధ్యక్షుడిగా తూర్పాటి జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శిగా మంతెన మోహన్, కోశాధికారిగా పిల్లి అనిల్ కుమార్, ఎన్నిక కావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బొమ్మల అశోక్, జాన్ ప్రభాకర్, కాగిత రాజు, దేగల శ్రీధర్, అందె రవికుమార్, దండిగం సమ్మయ్య, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ పదవిని కూతాటి కుమార్‌కే ఇవ్వాలి

## తెలంగాణ ఎరుకల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు శైలజ



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** పట్టణ కేంద్రంలోని స్థానిక విశ్రాంతి భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ ఎరుకల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నడిగడ్డ శైలజ మాట్లాడుతూ మా రాష్ట్ర అధ్యక్షుడు అయినా కూతాటి కుమార్ కు ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇవ్వాలని రాష్ట్ర ముఖ్యమంత్రిని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. కుతాటి కుమార్ గతం నుంచి వివిధ కుల సంఘాలలో పనిచేస్తూ సబ్బండ కులాల సంక్షేమం కోసం ఉద్యమాలు చేసిన ఘనత కుమార్ దని పేర్కొన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు అయిన కుమార్ కు అన్ని అర్హతలు ఉన్నాయి కాబట్టి, అతడికే ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇవ్వాలని మండల, జిల్లా, రాష్ట్ర కమిటీల నుంచి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# 10న జాతీయ కార్మికుల కోరికల దినం

## సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** కేంద్ర బీజేపీ ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, స్కీం వర్కర్లకు కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సీఐటీయూ ఆల్ ఇండియా కమిటీ పిలుపు మేరకు జులై 10న జాతీయ కార్మికుల కోరికల దినోత్సవం సందర్భంగా మండల కేంద్రాలలో జరిగే ధర్నాలలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ పిలుపునిచ్చారు. హనుమకొండ రాంనగర్ లోని సుందరయ్య భవన్ లో టి.ఉప్పలయ్య అధ్యక్షతన సీఐటీయూ జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాగుల రమేష్ మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చి ప్రైవేటీకరణ విధానాలను వేగవంతంగా అమలు చేసేందుకు ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే బొగ్గు గనుల ప్రైవేటీకరణకు పూనుకుందని ఆరోపించారు.కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు, సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగ భద్రత, పర్మినెంట్, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం లాంటి వాటి సాధనకు పోరాటాలు ఉధృతం చేయాలన్నారు.కార్మికుల కనీస వేతనాల ఊసే లేదు, పైగా అంగన్వాడీలను అతి తక్కువ రిటైర్ మెంట్ బెనిఫిట్స్ ఇచ్చి అన్యాయంగా ఇంటికి పంపిస్తున్నది. మంత్రి మాటల్లో రెండు లక్షలు ఇస్తామని చెబుతూ ఆచరణలో లక్ష రూపాయలకు జీవో ఇచ్చి బలవంతంగా రిటైర్మ మెంట్ చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బీజేపీ బాటలోనే ప్రయాణిస్తూ కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుంది. 30 సంవత్సరాలుగా పనిచేస్తున్న ఆశలకు పరీక్షలు నిర్వహిస్తామని నిర్ణయించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలపై కార్మికుల కోరికల దినోత్సవం సందర్భంగా ఎండగట్టాలని ఆయన పిలుపునిచ్చాడు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా ఆఫీస్ బేరర్స్ గాదె ప్రభాకర్ రెడ్డి, బొట్ల చక్రపాణి, పుల్ల అశోక్, పెండ్యాల రవి, బొల్లారపు సంపత్, రజిత, జిల్లా కమిటీ సభ్యులు యాకయ్య, బానోతు వెంకన్న, పల్లె రామన్న, రాజేష్, కె.జమున, కె.రమాదేవి, ఎన్.శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్‌కు అత్యాధునిక పరికరాలు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** హనుమకొండ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రక్త కేంద్రానికి కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన రూరల్ ఎలెక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ లిమిటెడ్ ఢిల్లీ కోటి నలబై ఐదు లక్షల విలువ గల అత్యాధునిక పరికరాలు సీఎస్ఆర్ నిధుల ద్వారా అందించారు. ఈ నిధుల ద్వారా అందించిన పరికరాలను పరిశీలించడానికి సంస్థ ప్రతినిధి భరద్వాజ్, రజనీకాంత్ శు క్రవారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హనుమకొండ శాఖను సందర్శించారు. ముందుగా సంస్థ ప్రతినిధులను చైర్మన్, పాలకవర్గం స్వాగతం పలికి రెడ్ క్రాస్ ఆవరణలో ఉన్న రెడ్ క్రాస్ జెనరిక్ మందుల షాప్, టైలరింగ్ గురుంచి వివరించారు. రెడ్ క్రాస్ రక్త కేంద్రంలోని పరికరాలను పరిశీలించి మెడికల్ ఆఫీసర్, ల్యాబ్ టెక్నిషన్లతో మాట్లాడి పరికరాల ఉపయోగం, పరికరాల ద్వారా ఎంత మందికి లబ్ధి జరిగింది తెలుసుకున్నారు. అదే విధంగా తలసేమియా సెంటర్ ను సందర్శించి తలసేమియా బాధితుల నుంచి కూడా ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. అనంతరం రెడ్ క్రాస్ పాలకవర్గంతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పాలకవర్గం సంస్థ ప్రతినిధులు భరద్వాజ్, రజనీకాంత్ ను శాలువాతో సత్కరించి పాలకవర్గం కృత్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా భరద్వాజ్ మాట్లాడుతూ రెడ్ క్రాస్ సొసైటీ రక్త కేంద్రం ఆధుకీకరణ కోసం అవసరమైన పరికరాలు ఆర్ఈసీ ద్వారా సమకూర్చడం సంతోషంగా ఉందని, ఈ సందర్భంగా పాలక వర్గం చేస్తున్న సేవ కార్యక్రమాలకు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పి.విజయచందర్ రెడ్డి, కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఈవీ శ్రీనివాస్ రావు, జిల్లా పాలకవర్గ సభ్యులు పొట్లపల్లి శ్రీనివాస్ రావు, రెడ్ క్రాస్ మెడికల్ ఆఫీసర్ డా.జి.కిషన్ రావు, రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బదిలీ కాదు సస్పెండ్ చేయాలి

## డీబీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** దళిత ఎస్ఐ శ్రీరాములు శ్రీనును వేధించిన అశ్వారావుపేట సీఐ జితేందర్ రెడ్డిని హైదరాబాద్ కు అటాచ్డ్ చేయడం కాదు, సీఐని సస్పెండ్ చేసి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేసి, వెంటనే అరెస్టు చేయాలని దళిత బహుజన ఫ్రంట్(డీబీఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా చుంచు రాజేందర్ మాట్లాడుతూ గత అయిదు నెలలుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావు పేటలో దళిత ఎస్ఐ శ్రీరాములు శ్రీను విధులు నిర్వహిస్తున్నారన్నారు. స్టేషను ఎస్‌హెచ్ఓ అయిన జితేందర్ రెడ్డి అడుగడుగున ఎస్ఐ పై కుల వివక్షతను ప్రదర్శించారని, ఆరుగురు కానిస్టేబుళ్లను వసూళ్లకు పెట్టుకొని ఎస్ఐని నిలబెట్టి కానిస్టేబుళ్లను కూర్చొపెట్టి అవమానపర్చాడన్నారు. అంతటితో ఆగకుండా తానే అవినీతి అక్రమాలు, వసూళ్లకు పాల్పడుతూ ఎస్ఐపైననే తప్పుడు అవినితి ఆరోపణలు చేయిస్తూ పత్రిక ప్రకటనలు ఇప్పించాడన్నారు. మానసికంగా కులం పేరుతో అవమానపరుస్తూ నిరంతరం వేధింపులు చేస్తుండటంతో కొన్ని రోజులు సెలవుపై సైతం వెళ్లాడన్నారు. సీఐ వేధింపులపై ఎస్ఐ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన సీఐ జితెందర్ రెడ్డిపై చర్యలు తీసుకొలేదన్నారు. దీంతో రెచ్చిపోయిన సీఐ మరింత వేధింపులకు గురి చేశాడన్నారు. ఈ వేధింపులను తట్టుకోలేక తన స్వంత జిల్లా కేంద్రమైన మహబూబ్ బాద్ కు జూన్ 30న రాత్రి చేరుకొని మార్కెట్ లో పురుగుల మందు తాగి ఎస్ఐ శ్రీరాములు శ్రీను ఆత్మహత్యయత్నం చేసుకున్నాడన్నారు. ప్రాణప్రాయ స్థితిలో ప్రస్తుతం సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో డీబీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్, జిల్లా కార్యదర్శి చుంచు నరేష్, జిల్లా నాయకులు మోరే అయిలయ్య, లింగాల రాజన్ బాబు, యం సుదర్శన్,యగేందర్, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ ఎదుట జీపీ కార్మికుల ధర్నా




**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** పది నెలలుగా పెండింగ్ లో ఉన్న గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలను చెల్లించాలంటూ (ఐఎఫ్ టీయూ)అనుబంధ సంస్థ తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్మికులు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. కనీస వేతనం అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని గ్రామపంచాయతీ కార్మికులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వేతనాలు రాక గ్రామ పంచాయతీ కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా జీపీ కార్మికుల వేతనాలు రూ. 26వేలకు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించి, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వేతనాలు చెల్లించని యెడల ఆందోళనలు తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రవి, సీపీఐఎంఎల్, ప్రజాపంథా జిల్లా కార్యదర్శి పాల్గొన్నారు.

# బొగ్గు గనుల వేలం పాటను రద్దు చేయాల్సిందే

## సింగరేణికే నేరుగా కేటాయించాలి

## కలెక్టరేట్ ఎదుట వామపక్ష పార్టీల ధర్నా




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** బొగ్గు గనుల వేలం పాటను తక్షణమే రద్దుచేసి సింగరేణికి నేరుగా అప్పగించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులుస్కైలబాబు, ఎంసీపీఐ(యు) జిల్లా కార్యదర్శి హెన్ రెడ్డి హంస రెడ్డి సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శుక్రవారం స్థానిక ఆర్ట్స్ అండ్ సైన్స్ ఆడిటోరియం నుంచి కలెక్టర్ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం సీపీఎం జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి అధ్యక్షత వహించగా స్కైలాబ్ బాబు హంస రెడ్డి, భిక్షపతిలు మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలోని శ్రావణపల్లి బొగ్గు గనులను కేంద్ర బీజేపీ ప్రభుత్వం వేలం వేస్తున్నది. సింగరేణి కంపెనీ కూడా ప్రైవేటు సంస్థలతో వేలం పాటలో పోటీ పడాలని నిర్ణయించడం తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే నాలుగు బ్లాకులు గత బీఆర్ఎస్ పాలనలోనే మోడీ ప్రభుత్వం ప్రైవేట్ సంస్థలకు అప్పగించింది. మన రాష్ట్రం నుంచే బొగ్గు గనుల శాఖా మంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి హైదరాబాదు కేంద్రంగానే వేలం పాట ప్రక్రియను ప్రారంభించటం దుర్మార్గమని వారన్నారు. బొగ్గు బ్లాకులన్నీ ప్రైవేట్ సంస్థలకు ఇచ్చిన తర్వాత సింగరేణినీ మూతపడే వైపు మోడీ ప్రభుత్వం నెట్టుతుందని వారు విమర్శించారు. ఈ ప్రయత్నాలను తెలంగాణ ప్రజలు అడ్డుకోవాలని వారు కోరారు. ఆర్ఎస్పీ జిల్లా కార్యదర్శి కొడగాని శివాజీ, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి జి.దయాకర్ మాట్లాడుతూ నేషనల్ మానిటైజేషన్ పైప్ లైన్ (నగదీకరణ) పేరుతో దేశంలో 6లక్షల కోట్ల విలువైన ఆస్తులను కేంద్ర ప్రభుత్వం ప్రైవేటు సంస్థలకు కట్టబెడుతున్నది. అందులో భాగంగానే రూ.28,747 కోట్ల విలువైన గనులను ప్రైవేటు సంస్థలకు ఇవ్వాలని నిర్ణయించారు. గత పదేండ్లలో మోడీ ప్రభుత్వం సుమారు 200 బొగ్గు బావులను ప్రైవేటు సంస్థలకు కట్టబెట్టారు. దీని ఫలితమే ఇప్పుడు జరుగుతున్న వేలం. దేశవ్యాపితంగా 10వ విడతలో 61 బొగ్గు బావులను వేలం వేస్తున్నారు. రాష్ట్రంలో బీజేపీ నుంచి 8 మంది శాసనసభ్యులు, మరో 8మంది పార్లమెంట్ సభ్యులు ఉండి కూడా తెలంగాణకు ఇంత అన్యాయం జరుగుతుంటే నోరు మెదపటం లేదని వారి విమర్శించారు. తెలంగాణ నుంచి ఎన్నికై బొగ్గుగనుల శాఖా మంత్రిగా ఉండి కూడా సింగరేణిని వేలంపాట వేయడం ద్వారా బీజేపీ నాయకత్వం తెలంగాణ ప్రజలకు ద్రోహం చేస్తున్నదని వారు మండిపడ్డారు. ప్రస్తుతం సింగరేణి 40 వేల మంది పర్మినెంట్ కార్మికులకు, మరో 26వేల మంది కాంట్రాక్ట్ కార్మికులకు ఉ పాధి కల్పించింది. రికార్డు స్థాయిలో తక్కువ ధరకే నాణ్యమైన బొగ్గును ఉత్పత్తి చేస్తున్నది. గత పదేండ్లలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు డివిడెండ్ రూపంలో రూ.49,666 కోట్లు చెల్లించింది. ఒకవైపు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ, మరోవైపు ప్రభుత్వాలకు ఆదాయాన్ని సమకూరుస్తుంది. ఇలాంటి సింగరేణి ప్రైవేటుపరం చేయాలని బీజేపీ చూస్తే రాబోయే రోజులలో తగిన గుణపాఠం తెలంగాణ ప్రజలు చెప్తారని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా నేతలు టి.ఉప్పలయ్య, వాంకుడోత్ వీరన్న, జి రాములు, మంద సంపత్, కడబోయిన.లింగయ్య, నాయకులు వల్లెపు రాజు, మంద మల్లేశం, కారు ఉపేందర్, సీపీఐ జిల్లా నేతలు ఆదరి శ్రీనివాస్, మంద సదాలక్ష్మి, కర్ర లక్ష్మణ్, ఎం భిక్షపతి, జి.రవి, సంతోష్, వేరుపుల సారంగపాణి, రాజు గౌడ్, తిరుపతి, సిరబోయిన కరుణాకర్, ఎంసీపీఐయూ జిల్లా నేతలు గడ్డం నాగార్జున, మాస్ సావిత్రి, శ్రీనివాసరావు, మొగిలి పాల్గొన్నారు.

# వ్యవసాయ మంత్రిని కలిసిన రైతు సంఘం నాయకులు



**వరంగల్ వాయిస్, నడికూడ :** తెలంగాణ రైతు రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు పాకాల శ్రీహరి రావు, ఉమ్మడి వరంగల్ జిల్లా వరికెల కిషన్ రావు ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ చిన్నారెడ్డిని కలిసి రైతు సమస్యలపై వినతి పత్రం అందజేశారు. స్వామినాథన్ కమిటీ సూచన ప్రకారం న్యాయంగా పంటలకు కనీస మద్దతు ధర ప్రకటించాలని, ప్రకటించిన ఎంఎస్పీకి చట్ట భద్రత కల్పించాలని, పంటల బీమా పథకం పంట నష్టం జరిగిన 30రోజులలో జరిగిన నష్టానికి తక్కువ కాకుండా నష్టపరిహారం చెల్లించాలని, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కూలీలతో సంబంధం ఉన్న అన్ని వ్యవసాయ పనులకు సంబంధి రైతు 50శాతం ఖర్చు భరించే విధంగా అనుసంధానం చేయాలని, రైతు ప్రైవేటు అప్పుల బారిన పడకుండా రైతుకు మూడు లక్షల వరకు రుణ సౌకర్యం కల్పించాలని, రైతులకు రాష్ట్ర ప్రభుత్వం గానీ కేంద్ర ప్రభుత్వం గానీ అన్ని విధాల సహాయ సహకారాలు అందించాలని వ్యవసాయ మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు రక్షణ సమితి మెదక్ జిల్లా అధ్యక్షుడు యాద గౌడ్, జిల్లా గౌరవ అధ్యక్షుడు అక్కమొల్ల మైసయ్య యాదవ్, జిల్లా కోశాధికారి అంతం గారి వెంకటేశం, సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రాఘవేందర్ రెడ్డి, సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు రామలింగారెడ్డి, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు హింగే భాస్కర్, వివిధ జిల్లాల రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

# తండాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సంతోష్



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** మండలంలోని వెలికట్టే గ్రామ శివారులో గల టీక్యా తండా, పెద్ద మాంగ్య తండాలలో శుక్రవారం పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డిల ఆదేశానుసారం కాంగ్రెస్ ముఖ్య కార్యకర్త సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మండల పార్టీ అధ్యక్షుడు సుంచు సంతోష్ పాల్గొని తండాలలో ఉన్నటువంటి వివిధ ప్రజా సమస్యలపై చర్చించి సమీక్షించడం జరిగింది. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ తొర్రూరు మండలంలోని వెలికట్టే గ్రామ శివారులో గల టీక్యా తండా, పెద్ద మాంగ్య తండాలలో నెలకొన్న ప్రజా సమస్యలను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, పార్టీ ఇంచార్జి ఝాన్సీ రెడ్డిల దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. తండాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. తదనంతరం పెద్ద మాంగ్య తండాలోని కెనాల్ కాలువను తండాకు చెందిన రైతులతో కలిసి సంతోష్ పరిశీలించి కాల్వ నీటికి సంబంధించిన విషయాలను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఝాన్సీ రెడ్డిల దృష్టికి తీసుకెళ్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు జాటోత్ రవి నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేష్, సంతోష్, రాములు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగుల ఆగ్రహజ్వాలలో కాంగ్రెస్ మాడి మసిగాక తప్పదు

## తెలంగాణ నిరుద్యోగుల సమితి రాష్ట్ర అధ్యక్షుడు చుంచు కుమార్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తెలంగాణలోని నిరుద్యోగుల ఆగ్రహానికి కాంగ్రెస్ ప్రభుత్వం గురవుతుందని, మళ్లీ స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ పార్టీ భూస్థాపితమేనని తెలంగాణ నిరుద్యోగుల సమితి రాష్ట్ర అధ్యక్షుడు చుంచు కుమార్ మండిపడ్డారు. నిరుద్యోగుల హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చే వరకు పోరాటం చేస్తామని ఆయన తేల్చిచెప్పారు. నిరుద్యోగుల మద్దతుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులను నిండా ముంచుతున్న తీరు స్పష్టంగా ఈ ఏడు నెలల పరిపాలనలో కనబడుతోంది. రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీలతో పాటు అశోక్ నగర్, దిల్ సుఖ్‌నగర్‌లో ఉన్న కోచింగ్ సెంటర్ల చుట్టూ తిరుగుతూ నిరుద్యోగులను రెచ్చగొట్టి నాటి ప్రభుత్వానికి వతిరేకంగా కార్యక్రమాలు చేపట్టారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే జాబ్ క్యాలెండర్ విడుదల చేసి, ఉద్యోగాల భర్తీ చేపడుతామని మాటిచ్చి మభ్య పెట్టి అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగులను నిండా ముంచుతున్న కాంగ్రెస్ కుచురకలు అంటించారు. నిరుద్యోగుల డిమాండ్లను నెరవేర్చకపోతే నిరుద్యోగుల ఆగ్రహ జ్వాలలో కాంగ్రెస్ పార్టీ మాడి మసి గాక తప్పదని హెచ్చరించారు. నిరుద్యోగులతో ప్రభుత్వం సంప్రదింపులు జరపాలని ప్రభుత్వానికి చుంచు కుమార్ సూచించారు

# రిజిస్ట్రార్‌కు కేయూ పాలకమండలి సభ్యుల అంగీకార పత్రం




**వరంగల్ వాయిస్, కేయూ :** కాకతీయ విశ్వవిద్యాలయ నూతన పాలకమండలి సభ్యులు తమ అంగీకారపత్రాన్ని రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డికి అందజేశారు. జులై 4న తెలంగాణ రాష్ట్ర విద్యా విభాగం నుంచి ఉత్తర్వులు వెలువడిన నేపథ్యంలో రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి నూతన పాలకమండలి సభ్యులతో శుక్రవారం సాయంత్రం విశ్వవిద్యాలయ కమిటీ హాల్ లో కలిశారు. అనంతరం వారి అంగీకారాన్ని తెలియచేస్తూ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డికి పత్రాలను అందించారు. వీరిలో ఆచార్య భానోత్ సురేష్ లాల్, డాక్టర్ భీమరాథి సుకుమారి, డాక్టర్ బొద్దిరెడ్డి రమ, డాక్టర్ మల్లం నవీన్, కె.అనితా రెడ్డి, డాక్టర్ చిర్ర రాజు, పుల్లూరి సుధాకర్ ఉన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి తమ అబినందనలు తెలిపారు. ఫైనాన్సు ఆఫీసర్ తోట రాజయ్యతో పాటు పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది నూతన పాలక మండలి సభ్యులను అభినందించారు.

# ఆసుపత్రుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ బి.కళావతి బాయి



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** ఆసుపత్రులలో నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్.బి.కళావతి బాయి అన్నారు. శుక్రవారం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి.కళావతి బాయి మహబూబాబాద్ పట్టణంలోని అమ్మ హాస్పిటల్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి రిజిస్టర్లు, రికార్డులను పరిశీలించారు. ధరల పట్టిక, అర్హత లేని సిబ్బందితో హాస్పిటల్ నడుపుచున్నందుకు, పరిశుభ్రతగా లేకుండా నడుపుతున్నందుకు గాను నోటీసులు జారీ చేశారు. తెలంగాణ రాష్ట్ర క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం ప్రకారం ప్రతి హాస్పిటల్ మేనేజ్మెంట్ వారు కూడా ధరల పట్టికను, డాక్టర్ల వివరాలను ప్రదర్శించాలని, ఫైర్ సేఫ్టీ మెజర్స్ కు సంబంధిచిన పరికరాలను అమర్చుకోవాలని, బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ప్రమాణాలను పాటించాలని, ప్రతి హాస్పిటల్ కు వాహనాలు నిలుపుటకు పార్కింగ్ స్థలం తప్పకుండా ఉండాలని, లేకుంటే చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఈ తనిఖీలో హెల్త్ ఎడ్యుకేటర్ మహేందర్ రెడ్డి, మంగమ్మ, ఇంచార్జి డీపీ హెచ్ఎన్ఓ పాల్గొన్నారు.

# విశ్వ బ్రాహ్మణ సంఘం కమిటీ ఎన్నిక

## అధ్యక్షుడిగా సిద్దోజు కృష్ణమూర్తి



**వరంగల్ వాయిస్, పరకాల :** మండలంలోని నాగారం గ్రామ విశ్వ బ్రాహ్మణ సంఘం నూతన కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.అధ్యక్షుడిగా సిద్దోజు కృష్ణమూర్తి, గౌరవ అధ్యక్షుడిగా కలకొండ కృష్ణమూర్తి, ఉపాధ్యక్షుడిగా బాలాజీ వేదమూర్తి, ప్రధాన కార్యదర్శిగా బాలాజీ నవీన్, కోశాధికారిగా కలకొండ రాజేందర్, గుడి చైర్మన్ గా బాలాజీ వెంకటేశ్వర్లును కుల సభ్యులు అందరూ ఏకగ్రీవంగా ఎన్నుకొవడం జరిగింది. అనంతరం గ్రామ సభ్యులు నూతన కమిటీని ఘనంగా సన్మానించారు.

అందరూ పుడతారు..మరణిస్తారు.. కానీ కొందరే మరణించినా కూడా జీవిస్తారు. ఆ కోవకు చెందినవారే **స్వర్గీయ దాస్యం ప్రణయ్ భాస్కర్.** వరంగల్ జిల్లా రాజకీయ ముఖచిత్రంపై చెదరని సంతకం ఆయనది.. యువజన, క్రీడల శాఖ మంత్రిగా తెలంగాణ నినాదమే నిషేధమైన రోజుల్లో ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సాక్షిగా జై తెలంగాణ అని గర్జించిన తెలంగాణ ముద్దుబిడ్డ ఆయన..1995లో జరిగిన ఈ సంఘటనను నేటికీ తెలంగాణ అసెంబ్లీలో గుర్తు చేసుకుంటున్నారంటే ఆయనకు ప్రత్యేక రాష్ట్రంపై ఉన్న మమకారం ఎలాంటిదో అర్థమవుతోంది. తెలంగాణ తొలి అసెంబ్లీ స్పీకర్ గా మధుసూదనా చారి ఏకగ్రీవంగా నియమితులైన తరుణంలో, 2022-2023 వార్షిక బడ్జెట్ ను ప్రవేశ పెట్టిన సమయంలోను ప్రణయ్ భాస్కర్ ప్రస్తావన అసెంబ్లీలో వినిపించింది. స్వర్గీయ ప్రణయ్ భాస్కర్ తెలంగాణ ఉద్యమంలో చాలా చురుకుగా ఉండేవారు.. తెలంగాణ పదాన్ని అసెంబ్లీలో ప్రస్తావిస్తే ఆనాటి స్పీకర్ దౌర్జన్యంగా ఆ పదాన్ని రికార్డుల నుంచి తొలగించిన విషయాన్ని గుర్తుచేసుకోవడం ప్రణయ్ భాస్కర్ పోరాట పటిమను గుర్తు చేస్తుంది. రేపు ప్రణయ్ భాస్కర్ జయంతి, వర్ధంతి సందర్భంగా ఆయన జీవిత-రాజకీయ ప్రస్థానం గురించి తెలియజేసే చిరుప్రయత్నమే ఇది.



- గడ్డం కేశవమూర్తి

# మరపురాని మహానేత

# స్వర్గీయ దాస్యం ప్రణయ్ భాస్కర్



## జిల్లా రాజకీయ ముఖచిత్రంపై చెదరని సంతకం

## అసెంబ్లీ సాక్షిగా జై తెలంగాణ అని గర్జించిన ఉద్యమ నేత



హనుమకొండ జిల్లా వడ్డేపల్లి ప్రాంతానికి చెందిన ప్రభుత్వ విద్యుత్ ఉద్యోగి దాస్యం రంగయ్య-శిలోత్రిదేవి పుణ్య దంపతులకు ఎనిమిది మంది సంతానం. అందులో రెండో సంతానంగా 1956 వ సంవత్సరం జూలై 6 వ తేదీన ప్రణయ్ భాస్కర్ జన్మించారు. వారిది మధ్యతరగతి కుటుంబం. రంగయ్య తన వృత్తి పట్ల అపారమైన గౌరవం కలిగి ఉండేవారు. వీరి కుటుంబం సమాజం పట్ల చాలా ఉత్తమమైన భావాలను కల్గి ఉంది. మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చిన ప్రణయ్ భాస్కర్ చిన్నతనం నుంచే నాయకత్వ లక్షణాలను కలిగి ఉన్నారు. ప్రతి ఒక్కరి సమస్యను తన సమస్యగా భావించి దాని పరిష్కారానికి ముందుండేవారు. ప్రణయ్ భాస్కర్ 1987 వ సంవత్సరం మే 8 న హైదరాబాద్ కు చెందిన సబితను వివాహం చేసుకున్నారు. వారికి ఇద్దరు సంతానం దాస్యం అభినవ్ భాస్కర్, దాస్యం అపూర్వ భాస్కర్. కాకతాలీయంగా ఆయన పుట్టినరోజైన జూలై 6 నాడే మృతి చెందడం కోట్లాది అభిమానులను కంటతడి పెట్టించింది.

### స్థానికంగానే విద్యాభ్యాసం..

ప్రణయ్ భాస్కర్ పాఠశాల విద్యాభ్యాసం వరంగల్ లోని ఏవీవీ విద్యాసంస్థల్లో జరిగింది. ఇంటర్మీడియట్ విద్యను హనుమకొండలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పూర్తి చేశారు. ఆర్ట్స్, సైన్స్ కళాశాలలో బీఏ సాహిత్యంలో డిగ్రీ పట్టాను పొంది కాకతీయ విశ్వవిద్యాలయం నుంచి తెలుగు విభాగంలో పీజీ పట్టాను సాధించారు. విద్యార్థిగా ఉన్న సమయంలోనే రాజకీయాల పట్ల ఆసక్తిని కనబర్చినారు. ఆర్ట్స్ కళాశాలలో విద్యార్థి సంఘాల ఎన్నికల్లో పోటీ చేసి విద్యార్థుల ప్రతినిధిగా ప్రతి సమస్యలో వారి పక్షాన నిలబడ్డారు. ఆర్ట్స్ కళాశాల నుంచే నాయకుడిగా ఎదిగారు. స్వశక్తితో కష్టపడి తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. డిగ్రీ అనంతరం ఒకసారి వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కౌన్సిలర్ గా స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. 1980లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో 'అస్థిరత' కొనసాగుతున్న సమయంలో 'విశ్వ విఖ్యాత నట సార్వభౌములు నందమూరి తారకరామారావు' తెలుగు జాతి ఘన కీర్తిని విశ్వవ్యాప్తం చేసేందుకు, తెలుగు ప్రజలకు నూతన పాలన రుచి చూపేందుకు 1982 వ సంవత్సరంలో తెలుగుదేశం పార్టీని స్థాపించి రాజకీయ అరంగేట్రం చేశారు. ప్రణయ్ భాస్కర్ ఆ సమయంలోనే ఎన్టీఆర్ మీద అభిమానంతో, సన్నిహితుల ప్రోద్బలంతో 1983 లో తెలుగుదేశం పార్టీలో చేరారు.

### టీడీపీలో క్రియాశీలకంగా..

నందమూరి తారకరామారావు సారథ్యంలోని తెలుగుదేశం పార్టీని బలోపేతం చేసేందుకు అహర్నిశలు కష్టపడ్డారు ప్రణయ్ భాస్కర్. సామాన్య కార్యకర్తగా ఉంటూనే పార్టీ గెలుపునకు అలుపెరుగని కృషి చేశారు. ఎన్టీఆర్ నాయకత్వంలో పార్టీ ఏ పిలుపునిచ్చినా దాన్ని ఆచరించి ఆయా కార్యక్రమాలను విజయవంతం చేయడంలో కీలకపాత్ర పోషించారు. క్రమశిక్షణతో పనిచేసి ఎన్టీఆర్ మన్ననలను పొందారు. వరంగల్ జిల్లా అధ్యక్ష పదవికి పోటీ చేసి రెండు ఓట్ల తేడాతో గాదె పాపిరెడ్డి చేతిలో ఓటమి పాలయ్యారు. అయినప్పటికీ నిరాశకు లోనుకాకుండా పార్టీకి, ప్రజలకు, కార్యకర్తలకు మరింత చేరువయ్యారు. ప్రతి ఒక్కరి కష్టసుఖాల్లో ఇంటి బిడ్డగా తోడు నీడై ఉన్నారు. పలు పనులకోసం జిల్లా నలుమూలల నుంచి వచ్చే ప్రజలకు, కార్యకర్తలకు దగ్గరుండి పని చేయించి, తిండి పెట్టి, తోవ ఖర్చులకు డబ్బులు కూడ ఇచ్చేవారు. ప్రజలు ప్రణయ్ భాస్కర్ ను ప్రణయన్న అని పిలుచేంత ఆప్యాయంగా ఉండేవారు. తనకున్న ఏకైక ఆదాయ వనరైనా 'వందన టెంట్ హౌస్' నుంచి రోజు వచ్చే రెండు, మూడు వందల రూపాయలను కూడా తన సొంతానికి కాకుండా పార్టీ కార్యకలపాలకు, కార్యకర్తల అవసరాలకు వాడేవారు. వరంగల్ జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శిగా విలువైన సేవలను అందించారు. 1984 లో హనుమకొండ అసెంబ్లీ టికెట్ ఆశించగా.. పార్టీ డాక్టర్ వెంకటేశ్వర్ రావుకు ఆ టికెట్ కేటాయించడంతో వారి గెలుపునకు విశేష కృషి చేశారు. కాలికి బలపం కట్టుకుని ఉదయం 6 గంటలకు తన సుజుకి మోటార్ సైకిల్ మీద గ్రామాలకు బయల్దేరి వెళ్లి రాత్రి 11 గంటలకు ఇంటికి చేరుకునేవారు. వెంకటేశ్వర్ రావు గెలుపు ప్రణయ్ భాస్కర్ భాగం కావడంతో ఆ విధంగా పార్టీకి తన విధేయతను చూపించారు. ఆనానే ప్రణయ్ భాస్కర్ ను ఎంతో మంది అణచివేసే ప్రయత్నాలు చేసినప్పటికీ ఆదరలేదు..బేదరలేదు. ఎలాంటి కుతంత్రపు రాజకీయాలు చేయలేదు. విలువలతో కూడిన రాజకీయల్లో అజాత శత్రువుగా ఆయన ఎదిగారు. 1989 లో హనుమకొండ అసెంబ్లీ టికెట్ ను ప్రణయ్ భాస్కర్ కు కేటాయించగా ప్రత్యర్థి దేశ రాజకీయాల్లో బలమైన నాయకుడిగా ఎదిగిన పీవీ నరసింహారావు కుమారుడు పీవీ రంగారావు కావడంతో వారి అర్థ, అంగ బలం ముందు ఒక సామాన్య కుటుంబం నుంచి వచ్చిన ప్రణయ్ భాస్కర్ నిలబడలేకపోయారు. రంగారావుపై ఇరవైమూడువేల ఓట్ల తేడాతో ఓడిపోయారు. కానీ గెలుపోటములను సమానంగా తీసుకొని ఓడిన చోటే గెలుపు తీరాన్ని ముద్దాడాలనే కాంక్షతో 1994 లో పార్టీ మరోసారి అదే అసెంబ్లీ స్థానాన్ని ఇవ్వగా రాష్ట్ర రాజకీయాలనే కాదు దేశ రాజకీయాలను తన ఆర్థిక సంస్కరణలతో శాసిస్తున్న ప్రధాని పీవీ కుమారుడు రంగారావుతోనే మరల ఢీకొట్టి ఈ సారి మాత్రం దేశ చరిత్రలో ప్రధాని కుమారున్ని ఓడించి శాసన సభ్యుడిగా సంచనాత్మకమైన విజయాన్ని అందుకుని రాష్ట్ర రాజకీయాలను తనవైపుకు తిప్పుకున్నారు. దీంతో నాటి తమిళనాడు ముఖ్యమంత్రి స్వర్గీయ జయలలిత ప్రశంసలు అందుకున్నారు. లాల్ బహదూర్ శాస్త్రి మైదానంలో నందమూరి తారకరామారావు క్యాబినెట్ లో దాస్యం ప్రణయ్ భాస్కర్ అను నేను శాసనం ద్వారా నిర్మితమైన భారత రాజ్యాంగం పట్ల....అంటూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిగా ప్రతిజ్ఞ చేశారు. యువజన, క్రీడల శాఖను చేపట్టారు.. ఇంతటి సంచలనాత్మక విజయానికి కారకులైన హనుమకొండ ప్రజలకు తన గెలుపును అంకితం చేసిన మహనీయులు స్వర్గీయ ప్రణయ్ భాస్కర్.







### 43 ఏండ్ల వయసులోనే..

ప్రణయ్ భాస్కర్ మంత్రిగా ఉన్న సమయంలోనే ఆరోగ్యం క్షీణించింది. కార్యకలాపాలకు దూరమయ్యారు. ఆస్తులు అమ్ముకుని అమెరికా వెళ్లి అపరేషన్ చేయించుకున్నప్పటికి అప్పటికే వ్యాధి తీవ్రమైంది. వారు పార్టీ ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్న సమయంలో ఉదయం బయలుదేరి గ్రామాల్లో తిరుగుతున్న సమయంలో వారికి తీవ్ర కడుపునొప్పి వచ్చేదని అపుడు గ్రామాల్లో దొరికే కూల్ డ్రింక్ లో ఉప్పు కలుపుకుని తాగితే ఉపశమనం పొందేవారని వారి సన్నిహితుడు తెలిపారు. అనంతరం ఉత్సాహంగానే ఉండడంతో మాయదారి ఆ మహమ్మారి వ్యాధిని గుర్తించలేదు.. 43 ఏండ్ల వయసులోనే మహానేతను విధి వెక్కిరించిందేమో కాల యముడు కన్ను వేశాడెమో విధాత రాసిన రాతకు విధేయుడై వేలాది మంది ప్రజలకు, కార్యకర్తలకు, కుటుంబ సభ్యులకు తీరని శోకాన్ని మిగిల్చి 1997 జూలై 6న జన్మదినాన్నే తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయారు.

### ఆశయాల కొనసాగింపుగా..

ప్రణయ్ భాస్కర్ ఆశయాల కొనసాగింపుగా.. యువ సారథిగా అమెరికాలో ఉన్నత ఉద్యోగాన్ని సైతం తృణప్రాయం చేసి ప్రజాసేవకు ఆకర్షితుడైన వారి తనయుడు యువనాయకుడు, విద్యావంతుడు దాస్యం అభినవ్ భాస్కర్ రాజకీయ ఆరంగ్రేటం చేశారు. ఇటీవలే జరిగిన గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో వారి తండ్రి నడియాడిన నేల వడ్డేపల్లి నుంచి ప్రజల మన్నలను పొంది కార్పొరేటర్ గా బల్దియా కార్యాలయంలో అడుగు పెట్టారు. ప్రణయ భాస్కరుడు భౌతికంగా దూరమై దశాబ్దాలు గడుస్తున్నా.. ప్రజల మదిలో ఇంకా బతికే ఉన్నారు. ప్రజా, కార్మిక నేతగా వెలుగొందిన ప్రణయ భాస్కరుడు ఆయా వర్గాల్లో సర్వదా చిరస్మరణీయుడు వారు ఆచరించిన విలువలు, విశ్వసనీయత, స్ఫూర్తి ఎల్లప్పుడూ ఇతరులకు ఆదర్శప్రాయమై శతవసంతాలు వర్ధిల్లుతుంటాయి. అభినవ్ భాస్కర్ తండ్రి ఆశయాలను ఆచరణలో పెడుతూ 'దాస్యం ప్రణయ్ భాస్కర్ ఫౌండేషన్' స్థాపించి తన తండ్రి చదివిన వడ్డేపల్లి ప్రభుత్వ పాఠశాలను దత్తత తీసుకుని ఫౌండేషన్ ద్వారా విద్యా సేవలో పాల్గొంటున్నారు. విద్యతో పాటు అనారోగ్యంతో బాధపడుతున్న వందల మందికి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆపన్నహస్తం అందించి నేనున్నానని అండగా నిలుస్తున్నారు.

# మురిపించి ... మాయమై

**తొలకరికే పరిమితమైన నైరుతి**

**మండుతున్న ఎండలు**

**చుక్క నీరు లేని వాగులు, చెరువులు**

**అదును దాటుతుందని రైతన్న ఆందోళన**



**వరంగల్ వాయిస్, మల్హర్ :** నైరుతి రుతుపవనాలు రాష్ట్రంలో ప్రవేశించి నెల పదిహేను రోజులు గడుస్తున్నా ఇప్పటి వరకు ఆశించిన స్థాయిలో వర్షాలు పడక పోవడంతో రైతుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. ఈ ఏడాది అధిక వర్షపాతం నమోదు అవుతుందన్న వాతావరణ శాఖ అధికారుల అంచనాలు తారుమారయ్యాయి. జులై మొదటి వారం గడిచినా ఎండ తీవ్రత తగ్గకపోవడంతో ఖరీఫ్ సాగు ప్రశ్నార్ధకంగా మారే అవకాశం ఉంది. నైరుతి రుతుపవనాలు రాష్ట్రంలో ప్రవేశించిన సమయంలో కురిసిన తొలకరి జల్లులకు విత్తనాలు వేసిన రైతులు ఆపై వరుణుడి రాక కోసం వేయి కళ్ళతో ఎదురు చూస్తున్నారు.

### రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు..

వేసవి కాలంలో కనీ విని ఎరుగని రీతిలో రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. దీంతో భూగర్భ జలాలు అడుగంటిపోయి బోర్లు ఎండిపోయాయి. ఇప్పుడు వర్షాకాలం ప్రారంభమై నెల పదిహేను రోజులు గడుస్తున్నా ఆశించిన వర్షపాతం నమోదు కాకపోవడంతో చెరువులు, వాగుల్లో చుక్క నీరు లేక వెలవెలబోతున్నాయి. వర్షాలు కురవకపోవడంతో భూ గర్భ జలాలు పెరగక బోర్లు సైతం సరిగా పోయడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అడపా దడపా కురిసిన వర్షాలకు వరి నార్లు పోసుకున్న రైతులు ఇప్పుడు వరుణుడి రాక కోసం ఎదురు చూస్తున్నారు. మరో వారం రోజుల్లో ఆశించిన స్థాయిలో వర్షాలు పడితే తప్ప ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ ముందుకు సాగే అవకాశం కనపడటం లేదు. వర్షాలు సరిగా లేక రైతులు పొలాల్లో చల్లిన పచ్చి రొట్ట విత్తనాలు అయిన జనుము, జిలుగులో కూడా ఎదుగుదల లోపించింది.

### గతేడాది రికార్డు స్థాయి వర్షపాతం..

గత సంవత్సరం జులై నెల మొదటి, రెండో వారాల్లో రికార్డు స్థాయి వర్షపాతం నమోదైంది. చెరువులు, కుంటలు మత్తడి దూకాయి. కానీ నేటి పరిస్థితులు అందుకు భిన్నంగా తయారయ్యాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎండ, సాయంత్రం భారీ గాలులతో అడపా దడపా చిరు జల్లులు కురవడం తప్ప ఒక్క భారీ వర్షం కూడా నమోదు కాలేదు. వర్షాలు కురవకపోవడంతో ఖరీఫ్ సీజన్ పనులు ముందుకు సాగడం లేదు. వరి నారు పోసుకున్న రైతులు నాటు కోసం సిద్ధం కావాలంటే భారీ వర్షాలు పడితే తప్ప పని మొదలు కాదు. ఈ బిన్న వాతావరణంలో బంగాళాఖాతంలో అల్పపీడనం, వాయుగుండం ఏర్పడితే తప్ప వర్షాలు కురిసే పరిస్థితి కనపడటం లేదు.

### గట్టి వర్షం లేదు..

**-కుంభం శ్రీనివాస్, రైతు, కుంభంపల్లి**



వానకాలం మొదలై నెల పదిహేను రోజులు అయింది. అప్పుడప్పుడు మబ్బు వచ్చి గిన్నన్ని చినుకులు పడుడు తప్ప ఇప్పటి దాక ఒక్క గట్టి వాన కూడా పడలే. చెర్లలో సుక్క నీళ్ళు కూడా రాలే. ఇంకో వారం రోజుల్లో ఒక్క గట్టి వర్షం అయిన పడక పోతే నాట్లు ఏసుడు కష్టం అయితది.

### నార్లు అయితే పోసినం..

**-వేమునూరి తిరుపతి, రైతు, కొండంపేట**



టైం దాటిపోతుందని నార్లు అయితే పోసినం. గట్టి వర్షం పడక బోర్లు కూడా సక్కగ పొస్తలేవు. పాటు కోసం నెల రోజుల కింద జిలుగు అలికిన కానీ ఈ ఎండలకు అది కూడా సక్కగా ఎదగ లేదు. ఇప్పుడు వర్షాలు పడకుంటే నాటు ఏసుడు కష్టం అయితది. గట్టి వర్షం పడితే ఏకాషి తరువాత నాట్లు ఏస్తం.

# జిల్లాలో ఇంటర్న్ షిప్ యూనిట్లు

**మండల సమైఖ్య ఆర్దికాభివృద్ధికి ఫలాలు**

**శ్రీనిధి ద్వారా రుణ ఏర్పాట్లు**

**మహిళలకు మీ సేవ కేంద్రాలు**

**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** మహిళాశక్తి పథకం కింద మీసేవ కేంద్రాలతో పాటు మహిళలకు ఆర్దికాభివృద్ధి ఫలలాను అందించేందుకు న్యూ ఇంటర్న్ షిప్ యూనిట్లను అందుబాటులోకి తేవాలని ప్రభుత్వం భావిస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా ప్రస్తుతం కొనసాగుతున్న మీ సేవ కేంద్రాలకు అదనంగా అవసరమైన ప్రతి గ్రామంలో మీ సేవ కేంద్రాలతో పాటు మహిళలకు వివిధ రకాల వృత్తి యూనిట్లు ఏర్పాటు చేయనుంది. ప్రభుత్వ, ప్రైవేట్ సేవలను మీ సేవ కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయి. పట్టణాలు, నగరాల్లో మాత్రమే అందిస్తున్న ఈ సేవలను ఇకపై ప్రతి గ్రామంలోనూ ఏర్పాటు చేయాలని తెలంగాణ సర్కారు తాజాగా నిర్ణయించింది. ఉత్సాహం ఉండి ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత సాధించిన మహిళలను మీ సేవా కేంద్రాల ఏర్పాటుకు ముందుకొచ్చే డ్వాక్రా సంఘాలను ఎంపిక చేయాలని అన్ని జిల్లాల కలెక్టర్లను ప్రభుత్వం ఆదేశించింది. ఇందుకు అనుగుణంగా గ్రామీణాభివృద్ధి శాఖ చర్యలు తీసుకుంటోంది. ఎంపీకకై మహిళలకు, డ్వాక్రా సంఘాలకు శ్రీనిధి ద్వారా రుణసాయం అందించి, ఆగస్టు 15 నాటికి మీ సేవ కేంద్రాలను ప్రారంభించాలని ప్రభుత్వం భావిస్తోంది.

### 1,500 గ్రామాల్లోనే..

రాష్ట్రంలో మొత్తం 12,769 గ్రామ పంచాయతీలు ఉంటే 1,500 గ్రామాల్లో మాత్రమే మీ సేవ కేంద్రాలు అందుబాటులో ఉన్నాయి. కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలతో పాటు ఆధార్ సేవలు, దరఖాస్తులు, చెల్లింపులు సహా 150కి పైగా ప్రభుత్వ సేవలు, 600కు పైగా ప్రైవేటు సేవల కోసం మీ సేవ కేంద్రాలను ప్రజలు వినియోగిస్తున్నారు. ప్రభుత్వ పథకాలకు దరఖాస్తులు చేసుకోవడంతో పాటు స్కాలర్‌షిప్‌లకు దరఖాస్తులు, కాలేజీ సీట్లు, కరెంటు బిల్లులు, ఇతరత్రా అనేక చలాన్లు చెల్లింపులు మీ సేవ కేంద్రాల ద్వారానే జరుగుతున్నాయి. ఇందుకు అనుగుణంగా మీ సేవ కేంద్రాలను డ్వాక్రా సంఘాల ఆధ్వర్యంలో మహిళలకు ఇస్తే మంచి ఫలితాలు ఉంటాయని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అంచనా వేస్తోంది. ఈ నేపథ్యంలో మహిళాశక్తి పథకం కింద మీసేవ కేంద్రాలను అందుబాటులోకి తేవాలని ప్రభుత్వం నిర్ణయించింది.

స్త్రీనిధి ద్వారా మీ సేవ కేంద్రం ఏర్పాటుకు రూ. 2.50 లక్షల రుణాన్ని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంజూరు చేయడమే కాకుండా అధికారుల పర్యవేక్షణలో గుర్తింపు పొందిన సంస్థల నుంచి కంప్యూటర్లు, ప్రింటర్లు, బయోమెట్రిక్ సామాగ్రి, కెమెరా, ఇంటర్నెట్ కనెక్షన్ కొనుగోలు చేయించనున్నారు. ప్రభుత్వం మరో అడుగు ముందే చేసి స్వయం సహాయక సంఘాల సభ్యులతో క్షౌరశాల, పాలు, కిరాణం, కంగన్ హాల్, చెప్పులు, బట్టల దుఖాణం వంటి ఏర్పాటు చేస్తోంది. జిల్లాలో 681 గ్రామాఖ్య సంఘాల నుంచి తొలివిడత 225 సంఘాలను ఎంపిక చేశారు. జిల్లాలో మొత్తం 8,150 యూనిట్లు ఏర్పాటు చేసి ప్రతి యూనిట్ కు రూ. 1.14 లక్షల రుణ సదుపాయం అందించనున్నారు.



### స్త్రీ నిధి ద్వారా రుణం:

**– శంకర్, ఏపీయం**

మీ సేవ కేంద్రాల ఏర్పాటుకు అవసరమైన రూ. 2.5 లక్షల రుణం శ్రీనిధి ద్వారా అందజేస్తారు. అవసరమైన కంప్యూటర్లు, ప్రింటర్లు, జీపీఎస్, బయోమెట్రిక్ పరికరాలు, కెమెరా ఇంటర్నెట్ కనెక్షన్ కొనుగోలు చేయాల్సి ఉంటుంది. తీసుకున్న రుణాన్ని వాయిదాల పద్దతిలో నెలనెల చెల్లించాలి. ఇంటర్ ఉత్తీర్ణత సాధించిన గ్రామ సమైక్య సభ్యులను ఎంపిక చేస్తారు. వీరికి మీసేవ కేంద్ర నిర్వహణ, సేవలపై హైదరాబాద్ లో శిక్షణ ఇస్తారు. మీసేవ కేంద్రాల నిర్వహణ మొత్తం మహిళా సంఘాలు చూసుకోవాల్సి ఉంటుంది. జిల్లాలొ 24 కేంద్రాలు ఏర్పాటుకు సన్నహాలు చేస్తున్నాం. ఎంపిక చేసిన సభ్యులకు త్వరలోనే శిక్షణ ఉంటుంది. అది పూర్తికాగానే వచ్చేనెల ఆఖరుకు ప్రారంభించేలా చూస్తాం.

# మొగోళ్లయితే టచ్ చేసి చూడండి

**అక్రమాలు కప్పిపుచ్చుకునేందుకే బీఆర్ఎస్ నాయకుల డ్రామాలు**

**వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని టచ్ చేస్తే గాంధీ భవన్ కూలుస్తామంటూ కొందరు మాజీ ఎమ్మెల్యేలు ప్రగల్బాలు పలుకుతున్నారని, మొగోళ్లయితే గాంధీభవన్ ను టచ్ చేయాలని వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి సవాల్ విసిరారు. హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన పత్రికా విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ సెంటిమెంట్ తో అధికారంలోకి వచ్చిన బీఆర్ ఎస్ నేతలు నేడు నీతి వాక్యాలు మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. బీఆర్ఎస్ నాయకులకు మతిభ్రమించిందని, వారు చేసిన అక్రమాలను కప్పిపుచ్చుకునేందుకు డ్రామాలాడుతున్నారన్నారని మండిపడ్డారు. ల్యాండ్ కబ్జాలు చేసినోళ్లపై రౌడీ షీట్ ఓపెన్ చేసి చెడ్డీలు మీద ఉరికిస్తమన్నారు. దాస్యం వినయ్ భాస్కర్ చేసిన అక్రమాలు రెండు రోజులకు ఒకటి చొప్పున బయటపెడుతానని పేర్కొన్నారు. ఇక నర్సంపేటలో పీకలేని పెద్ది సుదర్శన్ రెడ్డి ఇక్కడి వచ్చి పీకుతాడా? ఎన్నికల్లో ప్రజలు ఓడించినా ఇంకా బుద్ధి రాలేదన్నారు. తాను వాళ్లలా గాలి మాటలు మాట్లాడడం లేదన్నారు. అన్ని అధారాలు ఉన్నాయని, వాళ్లకు ఆ స్థలాన్ని కేటాయించలేదని, ప్రెస్ క్లబ్ వెనకాల ఉన్న జాగా ఇస్తే వారు మార్పు కోసం లెటర్ పెట్టారు కానీ.. కేటాయించలేదన్నారు. గత ప్రభుత్వం 28 జిల్లాల్లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు పార్టీ కార్యలయం నిర్మాణానికి ఒక ఎకరం భూమి కేటాయిస్తూ జీఓ జారీ చేసిందన్నారు. మేము పార్టీ కార్యాలయం కోసం అప్లికేషన్ పెడితే అకనాలెడ్జ్ ఇచ్చారు తప్ప పార్టీ కార్యాలయానికి స్థలం కేటాయించలేదు. కేవలం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాలకు మాత్రమే స్థలం కేటాయించుకున్నారని మండి పడ్డారు. బాలసముద్రంలో అనుమతి లేకుండా నిర్మించిన బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్ ని ఖచ్చితంగా కూలగొడుతామని నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు, మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కూచన రవళి, పీసీసీ సభ్యులు నమిండ్ల శ్రీనివాస్, మాజీ సమితి ప్రెసిడెంట్ అసోద రాజయ్య, కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ మొహమ్మద్ అజీజ్ ఖాన్, కార్పొరేటర్లు పోతుల శ్రీమాన్, సయ్యద్ విజయశ్రీ రజాలి, గుంటి శ్రీనివాస్, ఇనుగాల మానస రాంప్రసాద్, చీకటి శారద ఆనంద్, మాజీ కార్పొరేటర్లు మొహమ్మద్ అబుబాకర్, పుప్పల ప్రభాకర్, తాడిశెట్టి విద్యా సాగర్, వీరగంటి రవీందర్, మాధవి రెడ్డి, అనుబంధ సంఘాల అధ్యక్షులు బంక సరళ, పల్లకొండ సతీష్ గుంటి స్వప్న, నాయకులు బంక సంపత్, నాయిని లక్ష్మా రెడ్డి, రహీమున్నిస్సా బేగం, తాళ్ళపల్లి మేరీ, ఇప్ప శ్రీకాంత్, పల్లె రాహుల్ రెడ్డి డివిజన్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com